# సాక్షి 24|7

జనగామ

ఆదివారం 20-8-2017




**'సాక్షి' ఫొటోగ్రాఫర్ వేణుగోపాల్‌కు అవార్డు** - 2లో

నవీన్‌మిట్టల్, అల్లం నారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న వేణుగోపాల్

# పోరుగడ్డలో పొలిట్రిక్స్



- 2019 ఎన్నికలే లక్ష్యంగా నేతల వ్యూహాలు
- అసమ్మతి కార్యకర్తలకు గాలం
- పాలకుర్తిలో టీఆర్ఎస్, కాంగ్రెస్‌లో పోటాపోటీగా చేరికలు
- ఆసక్తిగా మారుతున్న రాజకీయ సమీకరణాలు

సాక్షి, జనగామ: పోరుగడ్డలో అప్పుడే రాజకీయ వాతావరణం వేడెక్కింది. 2019లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం వివిధ రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే వ్యూహాలను రచిస్తున్నాయి. గ్రామ, మండల

- మిగతా 2లో

సమీక్షలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



# ప్రతి ఎకరానికి నీరు

- భూ సేకరణను వేగవంతం చేయాలి
- అక్టోబర్ టార్గెట్‌గా 'మిషన్ భగీరథ' పనులు ముగించాలి
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

జనగామ:

జిల్లాలో రానున్న యాసంగిలో ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తామని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో దేవాదుల ఎత్తిపోతల పథకం, మిషన్ భగీరథపై శనివారం కలెక్టర్ శ్రీదేవసేన అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ అనుకున్న మేరకు వర్షాలు లేకపోవడంతో జిల్లాలోని

- మిగతా 2లో

**వీకెండ్**



# 'ఆరోగ్య' ఆలయం

- 7,8,9,10 పేజీల్లో

- పేదలను అక్కున చేర్చుకుంటున్న వరంగల్ ఎంజీఎం
- రోగులకు అధునాతన సేవలందిస్తున్న వైద్యులు
- నాలుగు జిల్లాల ప్రజలకు అండగా నిలుస్తున్న ధర్మాస్పత్రి

# పోరుగడ్డలో పొలి'ట్రిక్స్'

▶మొదటిపేజీ తరువాయి

స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులను ఆకట్టుకుని తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ప్రజల్లో పలుకుబడి, పది మందితో ఓట్లు వేయించే సామర్థ్యం కలిగిన చోటా మోటా లీడర్లను తమ పార్టీలోకి లాగేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. ఇందులో ప్రధానంగా అధికార టీఆర్‌ఎస్ పార్టీ విపక్షాలపై గురిపెట్టింది. ఇదే క్రమంలో ప్రతిపక్షాలు సైతం అధికార పార్టీలోని అసమ్మతి నేతలకు గాలం వేస్తున్నాయి. ప్రధాన పార్టీలు వలసలపై దృష్టి సారించడంతో జిల్లా అంతటా ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.

**చేరికలపై కసరత్తు..**

2019 సార్వత్రిక ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉంది. అయితే మరో ఏడాదిలో సర్పంచ్ ఎన్నికలు జరుగనున్న తరుణంలో గ్రామ స్థాయిలో ఎక్కువ సర్పంచ్ స్థానాలను గెలిపించుకుంటే ఎమ్మెల్యే ఎన్నికల వరకు పార్టీకి కొంత బలం ఉంటుందనే భావనతో అన్ని పార్టీలు వలసలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్ర సాధనకోసం పోరాడిన వారికి టీఆర్‌ఎస్‌లో గుర్తింపు లభించక పోవడంతో వారు కొంత నిరుత్సాహంలో ఉన్నట్లు సమాచారం. మరికొంతమంది చేరికలతో గులాబీ పార్టీలో కొత్త, పాత వర్గాలు ఏర్పడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికార పార్టీలో అసమ్మతి నేతలుగా ఉన్న వారిని గుర్తించి తమ పార్టీకిలోకి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కాగా, ఇతర పార్టీలో ఉన్న వారి సైతం తమ గూటిలో చేర్చుకునేందుకు గులాబీ నేతలు కూడా లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

**పాలకుర్తిలో పోటాపోటీగా కార్యక్రమాలు..**

జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలో అధికార టీఆర్‌ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీగా కార్యక్రమాలు చేపడుతున్నాయి. టీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డిలు తమ పార్టీలో చేరికలకు శ్రీకారం చుట్టారు. కార్యకర్తల నుంచి మండల, నియోజకవర్గ స్థాయి నాయకులను తమతమ పార్టీలో చేర్చుకునేందుకు చక్రం తిప్పుతున్నారు. కొంతమంది టీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ వైపునకు పోతుండగా.. మరికొందరు కాంగ్రెస్ నుంచి అధికార పార్టీలోకి చేరుతుండడంతో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. ఈ నియోజకవర్గంలో రోజు ఏదో ఒకచోట అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి వలసలు సాగుతున్నాయి.

**జనంలోకి నేతలు..**

ఏదో రకంగా నిత్యం జనంలోకి వెళ్లేందుకు పార్టీల నేతలు పావులు కృషి చేస్తున్నారు. జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతో బిజీబిజీగా ఉంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, వైఎస్సార్‌సీపీ, టీడీపీ, వామపక్ష పార్టీలు సైతం నిత్యం ఏదో చోట ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. శుభకార్యాలు, పరామర్శలతో సామాన్యులకు దగ్గరయేందుకు నాయకులు ప్రయత్నిస్తున్నారు. మొత్తంగా జిల్లాలో ఎన్నికల సందడి ఇప్పుడు ప్రారంభమైందని చెప్పవచ్చు.



# ప్రతి ఎకరానికి నీరు

▶మొదటిపేజీ తరువాయి

రిజర్వాయర్లలో సామర్థ్యం కంటే తక్కువగా నీటినిలవ్వలు పడిపోయాయని, దీంతో ప్రస్తుత ఖరీఫ్‌లో రైతులకు సాగునీరు అందించలేకపోతున్నామని తెలిపారు. డిసెంబర్‌లో రెండో పంటకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల లిఫ్టు ఇరిగేషన్ వద్ద నిత్యం నాలుగు మోటార్లు పనిచేసే విధంగా అధికారులు దృష్టి సారించాలన్నారు. దేవాదుల మొదటి దశలో 180, రెండో దశలో 147, మూడో దశలో 159 చెరువులను నింపే విధంగా చూడాలన్నారు. జిల్లాలోని మిగతా ఐదు రిజర్వాయర్లు 80 శాతం మేరకు పూర్తి కావస్తుంటే, చెన్నూరులో ప్రారంభదశలో ఉండడం సిగ్గుచేటన్నారు.

**మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై ఆగ్రహం**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులపై అధికారులకు పట్టింపులేకుండా పోయిందని కడియం శ్రీహరి వారిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇంటింటికీ తాగునీటిని అందించిన తర్వాతనే ఓట్లకోసం వస్తానని సీఎం స్పష్టం చేసినా అధికారులు అలసత్వం వహించడం పద్ధతిగా లేదన్నారు. అధికారులు, ఏజెన్సీల మధ్య సమన్వయం లేకుండా పోయిందని, ఎక్కడా కూడా స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలకు సమాచారం అందించడం లేదని మందలించారు. మిషన్ భగీరథపై అధికారులు పకడ్బందీ ప్రణాళికలను రూపొందించకపోవడంతో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. కాగా, సమీక్షలో ఈఈపై డిప్యూటీ సీఎం కడియం మండిపడ్డారు. హైలెవల్ సమీక్షకు వస్తూ అసమగ్ర సమాచారంతో రావడం ఏమిటని మందలించారు.



సమీక్షకు హాజరైన వివిధ శాఖల అధికారులు

సీఎం మీపై ఎంతో నమ్మకం పెట్టుకుని ప్రజలకు హామీ ఇస్తే పని లో శ్రద్ధ లేకుంటే ఎలా అని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో 3,405 గ్రామాలకు ఇంటింటికీ తాగునీరు అందించేందుకు ప్రభుత్వం రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తుందని, బడ్జెట్ పెరిగినా భరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వచ్చే అక్టోబర్ మాసాన్ని టార్గెట్ చేసుకుని వందశాతం పనులను పూర్తి చేయాలని కోరారు. ఇదిలా ఉండగా, చెన్నూరు రిజర్వాయర్ భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని గతంలో సీఎంతో సహా మంత్రి హరీష్‌రావు ఆదేశించినా ఎందుకు స్పందించడం లేదని పాలకుర్తి ఎమ్మెల్యే దయాకర్‌రావు అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. బాధిత రైతులకు పరిహారం ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ శ్రీదేవసేన చెప్పారు.

**రిజర్వాయర్ కోసం సర్వే చేపట్టాలి : విప్ బోడకుంటి**

బచ్చన్నపేట మండలంలో రిజర్వాయర్ ఏర్పాటు కోసం అధికారులు సర్వే చేపట్టాలని శాసనమండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు కోరారు. కట్కూరు–బండనాగారం మధ్యన ఉన్న స్థలం రిజర్వాయర్ నిర్మాణానికి అనుకూలమన్నారు. సమీక్షలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పద్మ, జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తాటికొండ రాజయ్య, కలెక్టర్ శ్రీదేవసేన, జేసీ వనజాదేవి, దేవాదుల ఎత్తిపోతల పథకం చీఫ్ ఇంజనీర్ బందారయ్య, ఎస్‌ఈ ఏసురత్నం, డీఆర్వో మాలతి, ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆర్థిక సాధికారత సాధించాలి

**జనగామ:** సమాజంలో దివ్యాంగులు ఆర్థిక సాధికారత సాధించాలని, ఇందుకు తమవంతు సహకారం అందిస్తామని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. జిల్లా కేంద్రంలోని డీడబ్ల్యూఎంఓ కార్యాలయంలో కలెక్టర్ శ్రీదేవసేన చొరవతో హైదరాబాద్‌కు చెందిన వన్ చైల్డ్ వన్‌లైట్, సొసైటీ ఫర్ సోలార్ లైవ్‌లీ హుడ్ (సాలీడ్) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉషోదయ దివ్యాంగ్ సోలార్ కేంద్రాన్ని శనివారం కడియం శ్రీహరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ద్వారా తయారు చేసిన సోలార్ ల్యాంపులు, ఎల్‌ఈడీ దీపాలను అవసరం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రులు, సోషల్ వెల్ఫేర్ వసతి గృహాలతో పాటు పాఠశాలల్లో కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దివ్యాంగులు తయారు చేసిన సోలార్ బల్బుల వ్యాపారం మరింత పెంచేందుకు మార్కెట్ సౌకర్యాన్ని కల్పించే విధంగా చూడాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ శ్రీదేవసేన మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగుల కోసం తన నిధుల నుంచి రూ.7 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సోలార్ సంస్థచే ఇప్పటికే దివ్యాంగులకు శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. ప్రతినెల రూ.1000 లైట్లు తయారు చేయాలనే సంకల్పంతో దివ్యాంగులు ఉన్నారని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో శాసన మండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, జెడ్పీ చైర్‌పర్సన్ పద్మ, ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ గాంధీనాయక్, డీడబ్ల్యూఎంఓ పద్మజారమణ, మునిసిపల్ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, కమిషనర్ ఈశ్వరయ్య, టీఆర్‌ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త గుజ్జ సంపత్‌రెడ్డి, నాయకులు దామెర రవి పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం కడియం, విప్, ఎమ్మెల్యేలు హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు.



దివ్యాంగురాలిని సోలార్ బల్బుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

# డీసీఈఓ పరీక్ష రుసుం ఖరారు

**జనగామ అర్బన్:** జిల్లా విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో జిల్లా కామన్ పరీక్షల బోర్డు (డీసీఈఓ)కు సంబంధించిన పరీక్ష రుసుములు ఖరారైనట్లు డీఈఓ ఎస్.యాదయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2017–18 విద్యాసంవత్సరానికి గాను డీసీఈబీ ఏర్పాటు సంగ్రహణాత్మక మూల్యాంకనం ఎస్‌ఏ 1,2 ఫీజుల వివరాలను ఆయన వివరించారు. యాజమాన్య ప్రభుత్వ పాఠశాలలు 9, 10వ తరగతుల కోసం రూ. 60 ప్రైవేట్ పాఠశాలలు రూ.80 ఈనెల 31లోగా చెల్లించాలని ఆయన కోరారు. ఫీజు తేదీలను గమనించాలన్నారు.

# ‘సాక్షి’ ఫొటోగ్రాఫర్ వేణుగోపాల్‌కు అవార్డు

**జనగామ:** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనగామ జిల్లా సాక్షి ఫొటోగ్రాఫర్ గోవర్ధనం వేణుగోపాల్ రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి పొందారు. ఈ మేరకు ఐఅండ్‌ పీఆర్ కమిషనర్ నవీన్‌మిట్టల్, రిటైర్డ్ ఐఏఎస్, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా ఆయన అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే తెలంగాణ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ బషీర్‌బాగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో ఉత్తమ వార్తచిత్రంగా ‘నారు కన్నీరు’కు కూడా కన్సోలేషన్ బహుమతి అందుకున్నారు.

# శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

## డీఈఓ యాదయ్య

**జనగామ అర్బన్:** విద్యార్థులు ప్రయోగాల ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.యాదయ్య అన్నారు. పట్టణంలోని ఏకశిల విద్యా కళాశాలలో శనివారం నిర్వహించిన జాతీయ అన్వేషక ప్రయోగ నైపుణ్య పరీక్ష 2017 (ఎన్‌ఏఈఎస్‌టీ) ప్రారంభ సమావేశానికి కన్వీనర్ ఆర్.బాలరాజు అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రయోగ పూర్వక విద్యను అభ్యసించడం ద్వారా సృజనాత్మకత అలవడుతుందన్నారు. పరీక్షకు జిల్లా స్థాయిలో 30 పాఠశాలల నుంచి 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏకశిల విద్యాకళాశాల ప్రిన్సిపాల్ ఏ.మర్రెడ్డి, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు కేఎల్.మర్రెడ్డి, ఎం.లక్ష్మణ్‌జీ, ఎఫ్‌పీఎస్‌టీ సెక్రటరీ యూ.రాంమోహన్, శోధన్‌రెడ్డి, పుల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న డీఈఓ, ఉపాధ్యాయులు

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి



దేవరుప్పులలో త్రీఆర్స్ రికార్డులను పరిశీలిస్తున్న నీలంరెడ్డి

**దేవరుప్పుల:** త్రీ ఆర్స్ విధానంలో రాణించలేని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆ విభాగం జిల్లా పర్యవేక్షకుడు నీలంరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం దేవరుప్పుల, సీతారాంపురం, కామారెడ్డిగూడెం, ధర్మాపురం ప్రభుత్వ పాఠశాలల్లో ఆయన త్రీఆర్స్ అమలు తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలో సామర్థ్యం తగ్గిన విద్యార్థులకు 60 రోజుల్లో రాణించేలా ఆయా పాఠశాలలు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులు విధిగా డైరీ రాయడం మరువవద్దని సూచించారు. ఆయన వెంట ఎంఇఓ మేకల రవికుమార్, రిసోర్స్ పర్సన్ శేషు కుమార్, కేదారీ, రామయ్య ఉన్నారు.

# 'నాని' పిల్లల ఆస్పత్రి సీజ్

- రికార్డులు స్వాధీనం చేసుకున్న అధికారులు
- నేడో, రేపో మరో ఆస్పత్రి, స్కానింగ్ సెంటర్ సీజ్?
- వినాయక దవాఖాన లైసెన్స్ రద్దు

**జనగామ:**

యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఓ మహిళకు బలవంతంగా అబార్షన్ చేసేందుకు యత్నించిన నాని ఆస్పత్రిని శనివారం వైద్యా ఆరోగ్య శాఖ అధికారులు పోలీసుల సమక్షంలో సీజ్ చేశారు. ఈ నెల17న అర్ధరాత్రి 12 గంటలకు మహిళకు అబార్షన్ చేసే క్రమంలో అజ్ఞాత వ్యక్తి కలెక్టర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించిన విషయం తెలిసిందే. రెండు రోజులుగా డీఎంహెచ్ఓ అన్న ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ అశోక్ కుమార్ విచారణ చేస్తున్నారు. బాధిత మహిళతో పాటు బంధువుల నుంచి సమాచారం సేకరించారు. మహిళకు అబార్షన్ చేసేందుకు ఉపయోగించిన నాని ఆస్పత్రికి సీజ్ చేసి, అందులోని రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీనిపై విచారణ కొనసాగుతుందని పేర్కొన్నారు.

**మరో ఆస్పత్రి, స్కానింగ్ సెంటర్‌పై వేటు ?**

అబార్షన్ కేసులో జిల్లా కేంద్రంలోని మరో ఆస్పత్రి, ఓ స్కానింగ్ కేంద్ర నిర్వాహకుల సహకారం ఉందని అధికారులు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. విచారణలో భాగంగా ఈ రెండింటిని ఒకటి, రెండు రోజుల్లో సీజ్ చేసే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతుంది. అబార్షన్ విషయమై వైద్యవిధాన పరిషత్ రాష్ట్ర కమిషనర్ కరుణ ఆరా తీసినట్లు సమాచారం.



ఆస్పత్రిని సీజ్ చేస్తున్న అధికారి

**వినాయక ఆస్పత్రి లైసెన్స్ రద్దు చేసిన డీఎంహెచ్ఓ**

పట్టణంలోని వినాయ ఆస్పత్రి లైసెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు డీఎంహెచ్ఓ అన్న ప్రసన్న కుమారి తెలిపారు. ఆస్పత్రిని శనివారం రాత్రి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. గైనకాలజిస్టు, స్టాఫ్‌నర్సు లేకుండా నడిపించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదుగురు గర్భిణులకు సర్జరీలు చేసి ఇష్టానుసారంగా వదిలేసి ప్రాణాల మీదకు తెస్తున్నారన్నారు. తాత్కాలికంగా ఆస్పత్రిని తమ ఆధీనంలోకి తీసుకుని, ప్రభుత్వ వైద్యుల పర్యవేక్షణలో ప్రసూతి చేసుకున్న వారికి చికిత్సలు అందిస్తామన్నారు.

## సంక్షిప్తం

### ఆర్‌డబ్ల్యూఎస్ డీఈకి షోకాజ్ నోటీసు జారీ



డీఈ అనిల్ కుమార్

**జనగామ:** జనగామ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అనిల్ కుమార్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కోరుతూ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి కలెక్టర్‌ను ఆదేశించారు. శనివారం కలెక్టర్ సమావేశం హాలులో జరిగిన సమీక్షలో కడియం ఈ నిర్ణయం తీసుకున్నారు. మిషన్ భగీరథ పనుల పురోగతి, వివరాలను తీసుకురావడంలో నిర్లక్ష్యం వహించిన డీఈ పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటీసుకు సంబంధించిన ఉత్తర్వుల కాపీలను అందజేయాలని కోరారు. విధి నిర్వహణలో అంకితభావంతో అనిల్‌కుమార్ పని చేస్తున్నాడని ఎమ్మెల్యేలతో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు కడియం దృష్టికి తీసుకువెళ్లారు.

### 5న పీడీఎస్ బియ్యం వేలంపాట

**కొడకండ్ల:** అక్రమంగా నిల్వ ఉంచి పట్టుకొన్న పీడీఎస్ బియ్యాన్ని సెప్టెంబర్ 5న మధ్యాహ్నం 12 గంటలకు కొడకండ్లలోని ఎంఎల్ఎస్ గోదాం వద్ద వేలం పాట నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మహ్మద్ అబ్దుల్ హమీద్ తెలిపారు. మండలంలోని ఏడునూతలకు చెందిన రామిండ్ల ప్రసాద్ 35 క్వింటాళ్లు, ఈరంటి భాస్కర్ 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచగా సివిల్ సప్లయి అధికారులు దాడులు చేసి పట్టుకొని కేసు నమోదు చేశారు. అనంతరం బియ్యాన్ని గోదాంలో నిల్వ ఉంచడం జరిగిందని తెలిపారు. ఎఫ్‌జీవీల్ లైసెన్స్ కలిగిన వారు, ఆసక్తి కలిగిన వారు వేలం పాటలో పాల్గొనవచ్చని, క్వింటాల్ బియ్యం రూ.1700 తక్కువ కా కుండా పాట పాడాల్సి ఉంటుందని చెప్పారు.

### అందాల ప్రపంచాన్ని అందరికీ చూపించాలి: ఏసీపీ



ఫొటోగ్రఫీ దినోత్సవంలో పాల్గొన్న ఏసీపీ పద్మనాభరెడ్డి

**జనగామ అర్బన్:** అందాల ప్రపంచంలోని వింతలు, విశేషాలను ఫొటోగ్రాఫర్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించి అందరికీ చూపించాలని జనగామ ఏసీపీ పద్మనాభరెడ్డి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో జనగామ డివిజన్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎస్సై రవీందర్, డివిజన్, పట్టణ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు, పాల్గొన్నారు.

# 'వజ్ర' బస్సులను నిలిపేందుకు కృషి

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



జెండా ఊపి బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

**జనగామ:** జిల్లా కేంద్రంలో వజ్ర బస్సు సర్వీసులను నిలిపేందుకు మంత్రితో మాట్లాడతానని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో ఆయన శని వారం రెండు నూతన బస్సు సర్వీ సులను ప్రారంభించారు. జనగామ నుంచి వేములవాడ, జనగామ– సికింద్రాబాద్ వరకు నాన్‌స్టాప్ బస్సు సర్వీసును కొత్తగా నడిపించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా ఏర్పాటైన తర్వాత ప్రయాణికుల సంఖ్య బాగా పెరిగిందన్నారు. వజ్రా బస్సులతో పాటు మరిన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులను డిపోకు మంజూరు చేయించే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి రోజు స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కోరారు. మేనేజర్ శ్రీనివాసరావు, ఏఈ ప్రసూనలక్ష్మి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండ యాదగిరిరెడ్డి, నాయకులు పసుల ఏబేలు, రవి, లెనిన్, ఉడుగుల కిష్టయ్య, ఆనంద్, అధికారులు, సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# వైద్యశిబిరాలు నిర్వహించాలి

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మునిగాల కల్యాణ్‌రాజ్



కల్యాణ్‌రాజ్

**కొడకండ్ల:** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని వైఎస్సార్ సీపీ జనగామ జిల్లా అధ్యక్షుడు, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకర్గ సమన్వయకర్త మునిగాల కల్యాణ్‌రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం 'సాక్షి'తో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో, ముఖ్యంగా గిరిజన తండాల్లో విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు సోకే ప్రమాదం ఉందన్నారు. సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడకుండా ఉండేందుకై గ్రామీణ ప్రాంతాల్లో వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బందిచే వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మురుగు కాలువలను శుభ్రం చేయించడంతో పాటు మంచినీటి లీకేజీలను అరికట్టి కలుషిత నీరు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మురికివాడల్లో దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టి, దోమతెరలను ఉచితంగా ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు.

### ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య



మధు (ఫైల్)

**జనగామ అర్బన్:** మండలంలోని శామీర్‌పేటలో ఉరివేసుకుని ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన బనుక మధు (17) పట్టణంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడాడు. మధు మృతికి కారణాలు తెలియరాలేదు.

### దీక్ష విరమించిన గుడిసెవాసులు

**జనగామ అర్బన్ :** ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ 195 రోజులుగా ఏసిరెడ్డినగర్‌లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను శనివారం విరమించారు. ప్రభుత్వం, జిల్లా అధికారుల నుంచి తమకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో దీక్షలను విరమించామని గుడిసెవాసుల సంఘం నాయకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తమ దీక్షలకు మద్దతు తెలిపిన పార్టీలకు, యువజన, విద్యార్థి, కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. దీక్ష విరమణ కార్యక్రమంలో జేపీసీ చైర్మన్ ఆరుట్ల దశమంత రెడ్డి, డాక్టర్ రాజమౌళి, లక్ష్మీనారాయణనాయక్, ఆకుల వేణుగోపాల్ రావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొండ మధుసూదనరెడ్డి, ఎమ్మార్పీఎస్, సీపీఎం, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ డబుల్ బెడ్‌రూంలు

- ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

**జనగామ:** తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారందరికీ డబుల్‌బెడ్‌రూంలను ఇవ్వడానికి సిద్ధంగా ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జిలా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం సాయంత్రం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, కలెక్టర్ శ్రీదేవసేనతో కలిసి ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి బిల్లులను త్వరగా చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలకు వచ్చే సమస్యలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి తర్వితగతిన ఇళ్లను పూర్తి చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని కోరారు. సమావేశంలో గిరిజన సహకార సంస్థ చైర్మన్ గాంధీ నాయక్, హౌసింగ్ ఈఈ దామోదర్, తహసీల్దార్లు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.




సమీక్షలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

### బెస్ట్ టీచర్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ అర్బన్:** జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల నుంచి బెస్ట్ టీచర్ అవార్డు – 2017 కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.యాదయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఈ నెల24న సాయంత్రం 5గంటల లోపు డీఈఓ కార్యాలయంలో సమర్పించాలని డీఈఓ కోరారు.




## స్పెషల్ కంప్యూటర్ కోర్సులు

■ PGDCA, MDTP, హార్డ్‌వేర్, ఇంటర్నెట్ మొ॥ 12, 6 నెల కోర్సులు 60, 30 రో॥ నేర్పబడును. శిక్షణ తర్వాత Govt(R) సర్టిఫికెట్ ఇవ్వబడును. యువభారత్ కంప్యూటర్స్, పీజాబజార్, చౌరస్తా, HNK. 9346465292. [W-596549]

## ఉచిత శిక్షణ

■ Indoor/ Out Door PC & S.I కేవలం అడ్మిషన్ ఫీజుతో అమ్మాయిలకు ఉచిత శిక్షణ ఇవ్వబడును. స్టడీ సర్కిల్, సెల్: 9000641355, 9059770063. [W-596538]

## ITI SEATS

■ Electrician Seats are available in Vikas ITI. Contact: Ph: 08716-222551, 8919692124. [W-847388]

## 2017-18 ADMISSIONS

■ 2017-18 Admissions available in D.Ed, B.Ed, TPT, HPT, ITI (గ్యారంటీ పాస్) Cont: 9533406650, 7416864330. [W-596569]

## EDUCATION

■ మదీన & నవభారత్ హిందీ పండిట్ కాలేజ్, కర్నూలు. 2017-2018 బ్యాచ్ హిందీ పండిట్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. Note: మధ్యవర్తులను నమ్మవద్దు. కరస్పాండెంట్ - 88855 05185, ప్రిన్సిపల్ - 96426 57140. [L-598016]

■ డైరెక్ట్10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మసీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357, 9441579357, 95333 32611. [G-597393]




## TO-LET

■ Fully Furnished House at Ramky Enclave for Rent to Office only. Contact: 9347736482. [WA-3583]

■ Centrally located Family Portion with all Facilities including Car Parking. Opp. Raman High School, H.No. 2-5-721, Subedari. Cell: 9390120460, 7288894096 [W-596528]

■ HNK, శ్రీనివాస నగర్, హనుమాన్ టెంపుల్ ఎదురుగా (లేబర్ ఆఫీస్ వెనుకాల) 2BHK, 3rd ఫ్లోర్ రూ॥ 5500/- 24hrs నీటి వసతి. కిరాయికి ఇవ్వబడును. 9395561655, 9490157175. [W-596574]

## FOR SALE

■ 3 ఎకరాల 18 గుంటల చెరువు చేప/రొయ్యల సాగుకు అనువైనది. బ్రోకర్లు/ఏజెంట్లకు అవకాశం లేదు. ఆసక్తి గల మత్స్యకారులు సంప్ర: 9110391997. [WB-20506]

## R/E WANTED

■ WANTED 10 to 100 Acres of Lands Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]

## PLOT FOR SALE

■ HNK, 100Ft Road (తులసి బార్ దగ్గర) Two Sides 30' Road, LRS, Clear Title, 50x45, 245 yards Square Corner ప్లాటు అమ్మబడును. సంప్ర: 9700459171. [W-596550]

■ Medchal HMDA Prime Villa Plots NH-44 Facing Venture Gated Community all Amenities Direct Access to Medchal Rly.Stn. Spot Reg. 70% Loan. 9963584000, 9959392345. [H-693483]

## RENT / LEASE

■ HNK, కొత్తూరుజెండా - కుమార్‌పల్లి రోడ్డులో 4 అంతస్తుల New బిల్డింగ్ (Each ఫ్లోర్ 1850 Sq.ft) గలది లాంగ్‌టర్మ్ లీజుకు/అద్దెకు, నర్సింగ్‌హోమ్‌లు /బ్యాంక్‌లకు/ మెడికల్ షాపులకు / స్కూల్స్‌కు / ట్యూటోరియల్స్‌కు / ప్రభుత్వ & ప్రైవేట్ ఆఫీసులకు లీజుకు/ అద్దెకివ్వబడును. సంప్ర॥ 9032473508, Email:renthnk@gmail.com [WA-2258]

## కుడా లేఅవుట్ ప్లాట్లకై

■ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లేఅవుట్ ప్లాట్లకై సంప్రదించండి. సెల్: 9032111600. [W-596556]

## HOUSE FOR SALE

■ 2 Adjacent Independent RCC Old Houses 640 & 520 Sq.Yds. H.No. 5-8-85 with all Amenities for Sale @ Lashkar Bazar, Opp: Gopi Krishna Residency Hanmakonda, Warangal. Ph: 9121002691. [HA-189208]

■ Shamirpet 2 BHK House for Sale Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 8897738975, 9505666778. [H-693348]




## CIBIL SERVICES

■ CIBILకి సంబంధించిన ఎలాంటి సమస్యలైనా పరిష్కరించబడును మరియు ITR ఫైల్ చేయబడును. ఏకశిల పార్క్ ఎదురుగా, HNK. Cell: 8790207439, 9700914396. [W-596543]

## బిర్యానీ పాయింట్, టీ & టిఫిన్ సెంటర్ లీజు

■ మామిళ్ళ ఠర్బింగ్ కండీషన్‌లో ఉన్న బిర్యానీ పాయింట్, ఫాస్ట్‌ఫుడ్, టీ & టిఫిన్ సెంటర్ లీజుకు ఇవ్వబడును. ఇందులో టిఫిన్ సెక్షన్ సపరేట్‌గా కూడా ఇవ్వబడును. సెల్: 8499916215. [W-596576]

## టైలరింగ్ శిక్షణ

■ ఏడీము చారిటబుల్ ట్రస్ట్ తరుపున టైలరింగ్ ట్రైనింగ్ నేర్పించబడును. ప్రతి నెల 500 రూ॥లకు నేర్పించబడును. గణేష్‌నగర్, గుండ్ల సింగారం, HNK. జి.వి.పాల్- 9959326844, 9182271092. [W-596573]

## కోచింగ్ సెంటర్

■ జాతీయ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ క్రీడాకారులు, అయాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు MD.అన్వర్ గారి ఆధ్వర్యంలో Spl. Batch for Forest Range Beet Officer నవంబర్‌లో జరుగు Indian Army Rallyకి 10వ తరగతిలో SSC, GD కానిస్టేబుల్‌కు ప్రత్యేక బ్యాచ్‌లు ప్రారంభం. ఈ అవకాశం పోతే 9నెం॥ వరకు ఏ అవకాశం ఉండదు. అతితక్కువ ఫీజులలో యువతకు ఉద్యోగ మార్గదర్శిగా నిలుస్తున్న అయాన్ ఇనిస్టిట్యూట్‌లో చేరండి. సెల్: 8885885786. [W-596601]

## వివాహ పరిచయ వేదిక

■ పద్మశాలి అవివాహిత ప్రభుత్వ ఉద్యోగుల వివాహ పరిచయ వేదిక. వధూవరుల బయోడేటా పంపవలసిన ID: professionallinks.ts@gmail.com, Ph: 7013279513. [W-596601]

## యాత్రలు

■ కావేరి పుష్కరాల సందర్భంగా... శ్రీరంగం, రామేశ్వరం, కన్యాకుమారి, తిరువేంద్రం, శబరిమలై, తిరుపతి. బయల్దేరు తేది: 8th సెప్టెంబర్. 9 రోజులు భోజనంతో 8500/- 9949758499, 8522881919. [W-596537]

## HARSHA CATERING

■ Harsha Outdoor Caters if you ♥ good, Food, you'll ♥ us. Cont: Balasamudram Main Road, Hanamkonda. Contact: Cell: 9392667700, 9848072151. [W-596548]

## CITY@PEST CONTROL

■ చెదలు, బొద్దింకలు కొత్తగా కట్టబోయే బిల్డింగ్‌లకు ట్రీట్‌మెంట్ చేయబడును. Reg.No.1816, 15సం॥ గ్యారంటీ. సంప్ర: City@PestControl. Cell: 9246364485, 9542487565. [W-596602]

NP AV
PC, Laptop
Tablet, Mobile
सुरक्षा
Ransomware Protection
www.npav.net
92.72.70.70.50
98.22.88.25.66

## MOSQUITO SCREENS

■ దోమల నివారణకై అల్యూమినియం Musquito డోర్ & విండోస్‌కు సరసమైన ధరలలో బిగించబడును & న్యూ అల్యూమినియం బాత్‌రూం డోర్స్ అమ్మబడును. Sri Raghavendra Marketing, ప్రొ॥ బి.కిషన్- 9849467979. [W-596557]

## యాత్రలు

■ 2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చార్‌ధాం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైల్ కావేరి పుష్కర యాత్ర. 22/9 శ్రీలంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్: 93983 36779. [P-872906]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 205/-రూ॥
అదనపు లైను 55/- రూ॥లు మాత్రమే

## CHANGE OF NAME

■ I, KALAKOTE VICHITRA, D/o: Kalakote Bhaskar (Old Name) R/o: H.No.24-7-56, Flat No.C2, Pavan Towers, FathimaNagar, Kazipet, Warangal (Dist)- 506004, T.S. have changed the Surname as KALAKOTLA VICHITRA, D/o: Kalakotla Bhaskar (New Name) [W-596603]

## WATER PROOFING

■ We undertake Water Proofing Slabs/ Bathrooms/ Water Tank, Gronting Works & Materials available. SriSai Engineers Consultancy, Circuit House Rd, HNK. 9492187832, 0870-2566266. [WA-639]

## మొదటి జన్మదిన శుభాకాంక్షలు




## BUSINESS SERVICES



## BUSINESS OFFER

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44327 & 91339 39828. [R-171]

■ ఇంట్లో ఉంటూ ఎలాంటి మెషినరీ లేకుండా LCD గార్డ్స్ తయారీ, తయారైనవి మేమే కొంటాం నెలకు అధిక సంపాదన. సంప్ర: 9502206994, 7993097969. [H-693424]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ వౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ Learn & Earn in Commodity, Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V-360]

■ మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడి దారులు కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డెటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

## HEALTH CARE



## పైల్స్, ఫిస్టులా

■ పైల్స్, ఫిస్టులా, ఫిషర్ 99.9% సక్సెస్ for Ladies (ఆపరేషన్ లేకుండా) No Hospitalisation & No Complications. సంప్ర: డా॥ జి.హేమలత, 9491819416, 9440428208. [W-596539]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

## BODY MASSAGE

■ Body Massage & Steem Bath (A Complete Ayurvedic). Service available at your home # Sreeja Men's Parlour. Near: Raj Hotel, HNK. 8106228055. [W-618484]

## SEX SPECIALIST

■ ఆపరేషన్‌లేకుండా వరిబీజం,అర్శమొలలు,అంగస్తంభన, శీఘ్రస్కలనం, అన్నిరకాల సెక్స్ వ్యాధులకు చికిత్స చేయబడును. అనుపమ క్లినిక్, డా॥ SK.సర్వార్,D.N.Y.S కొత్తబస్టాండ్ రోడ్, HNK. 9346366031. [WA-3273]

## జలుబు, తుమ్ములు వేధిస్తున్నాయా!

■ నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి, తుమ్ములు రావడం సరిగ్గా శ్వాస ఆడకపోవడం, తల బరువుగా అనిపిస్తుంటే సంప్ర॥ డా॥ పొన్నాలక్ష్మి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, శ్రీదేవి షిషియన్‌మాల్ దగ్గర, HNK. 9440229646. [W-618378]

## శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్

■ ఎంతటి అసాధ్య వ్యాధులకైనను హోమియో చికిత్సకై సంప్ర॥ 28 సం॥ల Exp. Dr. Ch. జితేందర్, BHMS, శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్, Opp: న్యూబస్టాండ్, HNK. 9849117394. [W-618387]




■ Wanted DTP Operator, Primary: Telugu & Hindi. Middle School: Chemistry, Mathematics. Floor Incharge (Lady) 9392522837, 9392522840, 8686236623. [WA-10938]

■ కొత్తగా ప్రారంభమైన జిల్లాల్లో మండలాల వారీగా (SI.No.24) నుండి తెలంగాణలో రూపుదాల్చుతున్న (R) కం॥లో జాబ్ చేయుటకు 56 మంది స్త్రీ/పు॥ కావలెను. అ:10-డిగ్రీ, వ:18-28సం. 9866475249, 8639884499. [W-596568]

■ కోహినూర్ సెక్యూరిటీ సర్వీసెస్, హన్మకొండ, కాజీపేట, వరంగల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు), ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. సంప్ర: 8142017304, 7097709695. [W-596542]

■ ప్రముఖ ఆఫీస్‌లో పర్మినెంట్ జాబ్ చేయుటకు యువకులు కావలెను. అ:7-డిగ్రీ, ITI, P/F. వ: 17-26, నో ఫీజు, రూంఫ్రీ. ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు. సంప్ర: 8341423897. [W-596545]

■ వికలాంగులకు మాత్రమే. రండి కోర్స్ పూర్తి చేయండి. జాబ్‌తో వెళ్ళండి. A: 18-35, Q: 10th & Above @Grow Dr.Reddy Foundation క్లాక్ టవర్ Sec'bad. Ph: 9000714503/ 9177787042. [H-693520]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగుళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ వరంగల్ ప్రజలకు ఉద్యోగ అవకాశం. వరంగల్ పట్టణం నందు Non Woven ప్రింటింగ్ బ్యాగ్స్/ Plastic Covers మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వరంగల్ పట్టణం వాసులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం లభించును. Note : No Fees. Direct Job (Only for Gents) అర్హత: 10-డిగ్రీ, వయస్సు: 25-35 సం॥. శ్రీ రాజాబ్యాగ్స్, డోన్, కర్నూలు జిల్లా. 94406 52285, 99638 62168. [L-598215]

■ హైదరాబాద్‌లో PNS పెస్ట్ కంట్రోల్‌లో Male హెల్పర్స్ బైక్ డ్రైవింగ్ వచ్చినవారు కావలెను. అ:10th పాస్/ఫెయిల్. వయస్సు:20-28సం॥. మంచి జీతం, వసతి+ భోజనం కలదు. ఫోన్: 7095362794. [H-693777]

■ తెలుగు లేడీ టెలీకాలర్స్ కావలెను. మా లేడీస్ హాస్టల్‌లో ఉంటూ, జీ: 8000/- to 15,000/-, Qly: 10th, సంప్ర: Plot No. 96, H: 34-149, Neredmet, Malakajgiri, Hyd. 9154326219. [H-693088]

■ నెలకి 20 వేల జీతంతో బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్‌గా జిల్లాల వారీగా చేయగోరు వారు వివరములకు సంప్ర॥ ఫోన్:7396713998. [HA-693929]

■ ప్రముఖ US Based కంపెనీ నందు P/F చేస్తూ మంచి ఆదాయం సంపాదించే అవకాశం. ఫ్రెషర్స్, ఎంప్లాయీ, రిటైర్డ్ ఎంప్లాయీస్, హౌస్‌వైఫ్. వ:18+,Q: ఇంటర్+. ✆ 7989650340, 9676282550. [B-1273]

■ మీరు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారా? ఇంటర్నేషనల్ కంపెనీతో 2 లేక 4 గం॥ పనిచేస్తూ గొప్ప ఆదాయం సంపాదించే అవకాశం. అర్హత : Any డిగ్రీ. సంప్ర: ✆ 86884 82424. [B-442]

మీ చిన్నారి పుట్టినరోజు శుభాకాంక్షలను ఇప్పుడు సాక్షి ద్వారా తెలియజేయండి కేవలం రూ.500/- మాత్రమే

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ
9505507558
9010144453
వరంగల్
9705748198

## గమనిక


సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆదివారం | ఆగస్టు | 20 | 2017

సాక్షి Jangaon Town Sunday Special

మన జనగామ





• జనగామ : 9705346396 • జనగామ అర్బన్ : 9912230123
• బచ్చన్నపేట : 9640758724 • నర్మెట : 9666021990 • తరిగొప్పుల : 9553862984

“ కులం పునాదుల మీద దేనినీ సాధించలేం. ఒక జాతిని, నీతిని నిర్మించలేం.
- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

PUBLIC VOICE

## గిరిజన కళాభారతిని ఏర్పాటు చేయాలి



“ తెలంగాణలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందగల జనగామ జిల్లా అభివృద్ధికి నలువైపులా ఔటర్‌రింగ్ రోడ్డును ఏర్పాటు చేయడంతో పాటు యువతకు ఉపాధి కోసం ఇండ్రస్టీయల్, టెక్స్‌టైల్ పార్కును నెలకొల్పాలి. ఐటీ క్యారిడార్ కొరకు ప్రణాళికలను రూపొందించాలి. గిరిజన కళా భారతిని జిల్లాలో ఏర్పాటు చేయాలి. మెరుగైన విద్య, వైద్య సేవలను జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

– డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, గిరిజన ఐక్యవేదిక జిల్లా చైర్మన్

## సమగ్రాభివృద్ధి జరగాలి



“ జనగామ జిల్లా గోదావరి నీటితో పునీత మైన జిల్లా. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో క్షేత స్థాయి అభివృద్ధి జరిగే దిశగా పాలకులు చర్యలు తీసుకోవాలి. అగ్రికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడంపై రైతులకు నూతన సాంకేతిక విధానాలను అందుబాటులోకి తేవడం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. రైతులకు సాగు, ప్రజలకు తాగునీటిని అందించాలి.


– డాక్టర్ ఆరుట్ల దశమంతరెడ్డి, జిల్లా జేఏసీ నాయకుడు

# కొన్నెలో ‘గజగిరి’ గుట్ట

SUNDAY Special

**బచ్చన్నపేట:**

మండలంలోని కొన్నె గ్రామంలో ఉన్న గుట్ట ఏనుగు ఆకారంలో ఉండడంతో దానిని గజగిరి గుట్ట అని పిలుస్తారు. వందల ఏళ్ల క్రితం ఆ గుట్టపై కొందరు ఆవాసాలు ఏర్పాటు చేసుకొని జీవించేవారు. ఆ గుట్ట పక్క నుంచి వాగు ప్రవహిస్తుండడంతో ఆదిమానవులు నివాసాలు ఏర్పరుచుకొని గుట్ట కిందకు వచ్చి వేటాడి ఆహారాన్ని సంపాదించుకునే వారు. వర్షాలకు, చలికి, ఎండకు తట్టుకోలేక పెద్ద బండల కింద, సొరికెల్లో నివాసాలు ఏర్పరుచుకొనేవారు. వంటలు వండుకోవడానికి మట్టి పాత్రలను వినియోగించేవారు. తర్వాత జైనులు వచ్చి ఇక్కడ ఆవాసాలు ఏర్పరచుకున్నట్లు వారి సమాధుల చుట్టు రాళ్లను పాతిన ఆనవాళ్లు కూడా కనిపిస్తాయి. సూర్యుని కిరణాలు తాకని బావి కూడా ఒకటి ఉంది. ఈ నీటిని తీసుకొచ్చి పంట పొలాల్లో చల్లేవారు. ఈ నీటిని మూడు వారాలు తాగితే అన్ని జబ్బులు నయమవుతాయని చుట్టు పక్కల గ్రామస్తులు ఇప్పటికీ నమ్ముతారు. ఈ గుట్ట నుంచి కొడవటూరులోని శ్రీ సిద్ధేశ్వరాలయం, సిద్దెంకి గుట్టకు సొరంగమార్గం ఉన్నట్లు పలువురు తెలిపారు. గుట్ట చుట్టు కాలభైరవ, నాగదేవత, శివపార్వతుల, హనుమాన్ ఆలయాలు ఉన్నాయి. ఈ విశేషమైన ఆలయ చరిత్ర ఉన్నట్లు ప్రభుత్వం అధికారికంగా పరిశోధనలు జరపాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాలక్రమంలో గుట్టపై కలరా వచ్చి గుట్ట కింద కొన్ని ఇళ్లు ఏర్పరచుకోగా రాను రాను అది కొన్నె గ్రామంగా మారింది.



కొన్నెలోని గజగిరి గుట్ట ఇదే..



గుట్టపై ఉన్న సొరంగాలు

## ఎస్‌ఈఆర్‌పీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

• డిప్యూటీ సీఎం కడియంకు వినతిపత్రం అందజేత

**జనగామ అర్బన్:** పాలకులు తమ సమస్యలను పరిష్కరించాలని, తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మండలస్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు శనివారం డిప్యూటీ సీఎం కడియం శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు 12 ఏళ్లుగా తక్కువ వేతనంతో విధులు నిర్వర్తిస్తున్నామని ఈ విషయాన్ని అనేకమార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఎస్‌ఈఆర్‌పీ హెచ్ ఆర్ పాలసీ వర్తింపజేయాలని, కనీస వేతనం రూ.18500 ఇవ్వడంతో పాటు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని పలు సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను కడియంతో పాటు జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు యాదగిరిరెడ్డి, దయాకర్‌రావు, రాజయ్యలకు అందజేశారు. సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి, ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు అరుణ్‌కుమార్, కార్యదర్శి రజిత, సహాయకార్యదర్శి ఏ.జ్యోతి, కోశాధికారి మహేందర్ ఉన్నారు.

## సీపీఎస్ రద్దుకు పోరాటం



మాట్లాడుతున్న రాష్ట్రోపాధ్యాయ సంఘం వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు సదయ్య

**జనగామ అర్బన్:** ఉద్యోగుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) రద్దయ్యే వరకు పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఏ.సదయ్య అన్నారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆవిర్భవించి 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల కోసం ఎస్‌టీయూ పోరాటాలు చేసిందన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ. నర్సింహారెడ్డి, ఎన్. కనకయ్య, భానుప్రకాష్‌రావు, సిద్ధిరాములు, రమేష్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పును అమలు చేయాలి

• శాసనమండలి విప్ బోడకుంటికి వినతి పత్రం

**జనగామ:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వర్తిస్తున్న అన్–ఎయిడెడ్ ఆధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సర్వీసును సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేలా సహకరించాలని కోరుతూ శాసనమండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లకు శనివారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ ప్రభుత్వ పరమయ్యే క్రమంలో తమకు అన్యాయం జరిగిందన్నారు. నాటి సమైక్యాంధ్ర ప్రభుత్వం కోర్టు తీర్పును అమలు చేయకపోవడంతో పాటు తీర్పుకు వ్యతిరేకంగా డివిజన్ల బెంచ్‌కు వెళ్లిందన్నారు. విషయాన్ని ఆయా రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులను కలిసి మొరపెట్టుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. వారు తమ పక్షాన సుప్రీంకోర్టుకు వెళ్లగా అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. తీర్పును అమలు చేసేలా టీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. టీఆర్‌ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త గుజ్జ సంపత్‌రెడ్డి, గజ్జి శంకర్, నల్లగోని బాలకిషన్ గౌడ్, వేముల విద్యాసాగర్, లెనిన్ ఉన్నారు.

## ఆదర్శ పాఠశాలలో చేరండి

**బచ్చన్నపేట:** మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఆసక్తి ఉన్న విద్యార్థులు పాఠశాలలో చేరాలని ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. శనివారం స్థానిక పాఠశాలలో మాట్లాడుతూ 9, 10 తరగతులు, ఇంటర్మీడియట్‌లో ఖాళీలు ఉన్నాయని దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆన్‌లైన్‌లో చేయాలని తెలిపారు. మండల అభ్యర్థులకే అధిక ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తమ బయోడేటా ఫారాలను మాత్రం ఆదర్శ పాఠశాలలో అందజేయాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో కుల ధ్రువీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపల్ ఫోన్ 9951972225 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.



పుస్తెమట్టెలు బహూకరిస్తున్న తిరుపతిరెడ్డి

## పెళ్లికి పుస్తెమట్టెల బహూకరణ

**నర్మెట(తరిగొప్పుల):** మండలంలోని హన్మంతపూర్‌కు చెందిన నిరుపేద కుటుంబం అయిన ఆది లక్ష్మమ్మ–ఎల్లయ్య దంపతుల కుమార్తె కావ్య వివాహానికి సామాజిక సేవాకర్త ముక్కెర తిరుపతిరెడ్డి బంగారు పుస్తె, వెండి మట్టెలు, 50 కిలోల బియ్యం బహూకరించారు. ఈ వివాహ కార్యక్రమానికి సర్పంచ్‌లు కృష్ణమూర్తి, గోపమ్మ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం ఆగస్టు | 20 | 2017 సాక్షి

## తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.
సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:


| | |
|---|---|
| ఉచిత గదులు – | ఖాళీ లేవు |
| రూ.50 గదులు – | ఖాళీ లేవు |
| రూ.100 గదులు– | ఖాళీ లేవు |
| రూ.500 గదులు– | ఖాళీ లేవు |

సేవలు

| | |
|---|---|
| సహస్రదీపాలంకరణ సేవ– | ఖాళీ లేవు |
| వసంతోత్సవం | –ఖాళీ లేవు |
| ఆర్జిత బ్రహ్మోత్సవం | –ఖాళీ లేవు |

# గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వీరే

- ఆరు స్థానాలు ఏకగ్రీవం
- అధికారికంగా ప్రకటించిన కమిషనర్


ఎన్నిక పత్రాలను సభ్యులకు అందజేస్తున్న కార్యదర్శి బ్రహ్మయ్య

**వరంగల్ అర్బన్:** గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఆరుగురు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిషనర్ శ్రుతి ఓజా శనివారం సాయంత్రం అధికారికంగా వెల్లడించారు. ఈ మేరకు మహానగర పాలకసంస్థ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకారం స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన జాబితా పత్రాలను ఇన్‌చార్జి కార్యదర్శి బ్రహ్మయ్య నోటీసు బోర్డులో ప్రదర్శించారు. స్టాండింగ్ కమిటీ సభ్యులుగా 14వ డివిజన్ కార్పొరేటర్ బయ్యస్వామి, 28వ డివిజన్ కార్పొరేటర్ ఝెలగం లీలావతి, 42వ డివిజన్ కార్పొరేటర్ వీరగంటి రవీందర్, 47వ డివిజన్ కార్పొరేటర్ నల్లా స్వరూప రాణి, 54వ డివిజన్ కార్పొరేటర్ గుగులోతు రాజు, 57వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు వెల్లడించారు.

**'స్టాండింగ్' ఎన్నిక పత్రాల పంపిణీ..**
ఏకగ్రీవమైన స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక పత్రాలను గ్రేటర్ ఇన్‌చార్జి కార్యదర్శి, డిప్యూటీ కమిషనర్ బ్రహ్మయ్య పంపిణీ చేశారు. వాస్తవానికి ఈనెల 16న ఆరు పదవుల కోసం ఆరుగురే నామినేషన్లు వేశారు. దీంతో అదే రోజే ఎన్నికైనట్లు తేలిపోయింది. ఎన్నికల నిబంధనావళి ప్రకారం గ్రేటర్ అధికారులు స్టాండింగ్ కమిటీ నామినేషన్లను పరిశీలన చేశారు. తదుపరి నామినేషన్ల విత్ డ్రాకు రెండు రోజుల సమయం తీసుకున్న అధికార యంత్రాంగం ఎట్టకేలకు సభ్యుల ఎన్నిక ఏకగ్రీవమైనట్లుగా ప్రకటించారు. 54వ డివిజన్ స్వతంత్ర్య అభ్యర్థిగా గెలిచిన గుగులోతు రాజు టీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎక్స్ ఆఫీషియో సభ్యుడిగా మేయర్ నన్నపునేని నరేందర్ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఎన్నికైన ఆరుగురు కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారు. పక్షం రోజులకోసారి స్టాండింగ్ కమిటీ సమావేశాలుంటాయి. పలు అభివృద్ధి పనులకు సంబంధించిన కీలక నిర్ణయాలు స్టాండింగ్ కమిటీ నిర్ణయాలు చేస్తోంది. పాలనా వ్యవహారాలను, ఆర్థిక సంబంధ లావాదేవీలు కమిటీ పర్యవేక్షణలో కొనసాగనున్నాయి. అధికారికంగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక పత్రాలను స్వీకరించిన సభ్యులు మేయర్ నన్నపునేని నరేందర్, డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్‌లకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కానిస్టేబుల్‌కు తప్పిన ప్రమాదం

- వాగులో కొట్టుకపోయిన వైనం

**ములుగు రూరల్ :** ఏఎస్సై అంత్యక్రియలకు హాజరై స్వగ్రామానికి బయలుదేరిన కానిస్టేబుల్ ప్రమాదవశాత్తు వాగులో కొట్టుపోయాడు. చాకచక్యంగా వ్యవహరించి వాగు ఒడ్డున ఉన్న చెట్టును పట్టుకొని ప్రాణాలను కాపాడుకున్న సంఘటన ములుగు మండలం పంచోత్కులపల్లికి శనివారం చోటు చేసుకుంది. తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగపేట మండలం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై దోబె సారయ్య(57) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. శనివారం స్వగ్రామమైన పంచోత్కులపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. గతంలో రూరల్ జిల్లా నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌లో మృతుడు సారయ్య విధులు నిర్వహించడంతో అక్కడి సిబ్బంది అంత్యక్రియలకు హాజరయ్యారు. వచ్చిన పని పూర్తి చేసుకొని తిరిగి వెళ్తున్న క్రమంలో గ్రామ సమీపంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఎం.నాగేశ్వర్‌రావు అనే కానిస్టేబల్ వాగు దాటడానికి ప్రయత్నించాడు. జోరుగా వస్తున్న ప్రవాహానికి కొట్టుకపోయాడు. వచ్చిన తోటి సిబ్బంది గాలింపు చర్యలు మొదలుపెట్టారు. సుమారు 20 నిమిషాల తరువాత వాగు నుంచి 100 మీటర్ల దూరంలో ఒడ్డున ఉన్న చెట్టును పట్టుకొని నాగేశ్వర్‌రావు కనిపించాడు. దీంతో అతడిని పైకి లాగారు. నాగేశ్వర్‌రావు అప్రమత్తంగా ఉండకపోతే ప్రాణాలుపోయేవని తోటి సిబ్బంది తెలిపారు.

# సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవిప్రసాద్


దేవీప్రసాద్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

**వెంకటాపురం(భద్రాచలం):** సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్ అన్నారు.మండల కేంద్రంలోని అటవీశాఖ అతిథి గృహంలో శనివారం తెలంగాణ ఎన్జీఓల సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవిప్రసాద్ మాట్లాడారు. ఉద్యోగులు నూతన పెన్షన్ విధానం వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పీఎఫ్ఆర్‌డీ విధానం రద్దు కోసం 29 రాష్ట్రాల ఉద్యోగులు ఆందోళనకు సిద్ధమవుతున్నారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్నాయని తెలిపారు. 2004 సంవత్సరంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఉద్యోగులు పెన్షన్‌ను కోల్పోతున్నారని అన్నారు. ఈ నెల 29 హైదరబాద్‌లో 31 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పెన్షన్ విధానంపై పోరాటం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, రాజేందర్, నాయకులు రాజేష్‌కుమార్ గౌడ్, రామయ్య, వీరన్న, రామునాయక్, రత్నాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## భవిష్యం

**మేషం:** పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

**వృషభం:** రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

**కర్కాటకం:** ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

**సింహం:** ఆదాయం అంతగా కనిపించదు. భూ వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

**కన్య:** అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

**తుల:** చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

**వృశ్చికం:** కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

**ధనుస్సు:** కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

**మకరం:** రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

**మీనం:** దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

## వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు / వరంగల్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం / గరిష్ఠం కనిష్ఠం

28.2/24.0 / 26.1/24.0

### జాతీయం

| నగరం | గరిష్ట | కనిష్ట |
|---|---|---|
| ఢిల్లీ | 29.6 | 26.0 |
| కోల్‌కతా | 32.7 | 27.2 |
| బెంగళూరు | 28.6 | 20.3 |
| ముంబై | 27.8 | 25.6 |
| చెన్నై | 34.3 | 24.6 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట | పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట |
|---|---|---|---|
| నెల్లూరు | 34.6/28.0 | కర్నూలు | 29.1/23.2 |
| చిత్తూరు | 34.4/26.2 | నల్లగొండ | 28.6/23.4 |
| తిరుపతి | 34.4/26.2 | గుంటూరు | 28.2/24.0 |
| అనంతపురం | 33.8/24.7 | కాకినాడ | 27.5/24.7 |
| శ్రీకాకుళం | 32.5/25.5 | ఖమ్మం | 27.0/19.4 |
| విజయనగరం | 32.5/25.5 | కరీంనగర్ | 26.2/23.3 |
| కడప | 31.2/24.5 | వరంగల్ | 26.1/24.0 |
| ఒంగోలు | 29.8/24.9 | నిజామాబాద్ | 26.0/23.5 |
| ఏలూరు | 29.8/24.6 | మహబూబ్‌నగర్ | 26.0/22.5 |
| రాజమండ్రి | 29.8/24.6 | ఆదిలాబాద్ | 26.0/21.3 |
| తాడేపల్లిగూడెం | 29.8/24.6 | హైదరాబాద్ | 25.7/21.9 |
| విశాఖపట్నం | 29.3/26.0 | రంగారెడ్డి | 25.7/21.1 |
| విజయవాడ | 29.1/24.1 | మెదక్ | 25.4/21.5 |

## బుల్లితెర


www.sakshi.com

### SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి





**మూవీస్ నౌ**
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్




**హెచ్‌బీవో**
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్




**స్టార్ మూవీస్**
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యోసిల్



**మా మూవీస్**
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



**జీ సినిమా**
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్




మహాత్మాగాంధీ మెమోరియల్ ఆస్పత్రి... 1955 నవంబర్ ఒకటో తేదీన 80 పడకలతో ప్రారంభమైన ఆస్పత్రి దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం వేలాది మంది రోగులకు వైద్యసేవలందిస్తూ ఆరోగ్యాలయంగా విరాజిల్లుతోంది. ప్రారంభ సమయంలో ఓపీ బ్లాక్, ల్యాబ్ సౌకర్యం, మరో రెండు అదనపు వార్డులు ఉండగా.. 1961లో 150 పడకలకు పెంచారు. అప్పటికే ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరగడంతో రద్దీకి అనుగుణంగా 1962లో మరోమారు 350 పడకలకు అప్‌గ్రేడ్ చేశారు. ఈ క్రమంలో ఎంజీఎం ఆస్పత్రికి 1964లో ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరైంది. దాన్ని కాకతీయ మెడికల్ కళాశాలగా నామకరణం చేశారు. ఆ తర్వాత మెడికో విద్యార్థుల విద్యాబోధనకు అనుగుణంగా మరో 103 పడకలకు పెంచగా ఆ సంఖ్య 453కు చేరింది. అనంతరం కాలానుగుణంగా పడకల సంఖ్య 600 వరకు వచ్చింది. ఎంజీఎంలో సూపర్‌స్పెషాలిటీ సేవలు అందించాలనే ఉద్దేశంతో 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి 400 పడకలు పెంచుతూ మొత్తం 1000 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేశారు.

- తాటిపెల్లి నరేష్, ఎంజీఎం

## పేదలకు అండగా నిలుస్తున్న ఎంజీఎంహెచ్

- దినదినాభివృద్ధి చెందుతున్న పెద్దాస్పత్రి
- 80 నుంచి వేయి పడకలుగా అప్‌గ్రేడ్
- ఓపీ విభాగంలో ప్రతి రోజూ సుమారు 2,500 మందికి వైద్యసేవలు

# ఆరోగ్య ఆలయం





### ఆస్పత్రి విస్తీర్ణం

వెయ్యి పడకల ఎంజీఎం ఆస్పత్రిని 20.39.76 గుంటల విస్తీర్ణంలో విశాలమైన ప్రదేశంలో ఏర్పాటు చేశారు. అందులో 13.5 ఎకరాల్లో 28 భవనాలు నిర్మించారు. వాటిలో క్లినికల్ భవనాలు, ఆపరేషన్ థియేటర్లు, మెడికల్ వార్డులు, సర్జరీ వార్డులు, క్యాజువాలిటీ, లాండ్రీ, సీఎస్ఎస్‌డీ, డైయాటరీ, వర్క్‌షాపు, ఎంఆర్‌డీ, ఫార్మసీ, స్టోర్స్, అడ్మినిస్ట్రేషన్, ల్యాబొరేటరీ, రేడియోలాజీ, రేడియోథెరపీ భవనాలు ఉన్నాయి.

### మూడు ద్వారాలు..

ఎంజీఎం ఆస్పత్రికి ఉత్తర దిక్కు నుంచి వచ్చే ద్వారాన్ని హన్మకొండ గేట్‌గా పిలుస్తారు. దీన్నే ఫస్ట్ గేట్ అంటారు. ఈశాన్య దిక్కున ఉండే దాన్ని వరంగల్ గేట్‌గా.. సెకండ్ గేట్‌గా పిలుస్తారు. మార్చురీ దిక్కు నుంచి కూడా మరో గేటు ఉంటుంది. దక్షిణ దిశ నుంచి ఉన్న దీన్ని మార్చురీ గేట్ అంటారు.

### సూపరింటెండెంట్, ఆర్ఎంఓలతో..

ఐపీ, ఓపీ విభాగంతో పలు విభాగాలను పరిశీలించేందుకు ఆస్పత్రిలో సూపరింటెండెంట్ స్థాయి అధికారితో పాటు ముగ్గురు రెసిడెన్షియల్ అధికారులు(ఆర్ఎంఓ)లు అందుబాటులో ఉన్నారు. వీరు నిత్యం ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకుంటూ పరిపాలన సాగిస్తున్నారు.

### 18 విభాగాలతో 32 వార్డుల్లో..

18 క్లినికల్ స్పెషాలిటీ విభాగాల ద్వారా వేలాది మంది రోగులకు వైద్యచికిత్సలు అందిస్తున్నారు. ఆస్పత్రిలో మెడికల్ విభాగంలోని డెర్మటాలజీ, సైకియాట్రీ, న్యూరాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండ్రోక్రైనాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, పిడియాట్రిక్ విభాగాల ద్వారా రోగులకు సేవలందుతున్నాయి. అదేవిధంగా సర్జికల్ విభాగంలో జనరల్ మెడిసిన్, అర్థోపెడిక్స్, ఈఎన్‌టీ విభాగలతో రోగులకు చికిత్సలు అందిస్తున్నారు. సూపర్‌స్పెషాలిటీ విభాగం ద్వారా సైతం యూరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, పిడియాట్రి క్ సర్జరీ,న్యూరో సర్జరీ, సిటీ సర్జరీ సేవలను రోగులకు అందిస్తున్నారు.

### ప్రత్యేకంగా డయాగ్నస్టిక్ సేవలు..

ఓపీ విభాగం ద్వారా చికిత్స పొందే రోగులతోపాటు ఇన్‌పేషెంట్ ద్వారా చికిత్స పొందే రోగులకు అత్యాధునిక హంగులతో ఉచితంగా డయాగ్నస్టిక్ సేవలను అందిస్తున్నారు. ఇందులో భాగంగా ల్యాబ్ విభాగాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి.. బయోకెమిస్ట్రీ, పాథాలజీ, మైక్రోబయోలాజీ విభాగాల ద్వారా రక్తపరీక్షలు చేస్తున్నారు. అదేవిధంగా.. రేడియాల జీ విభాగం ద్వారా సిటీ, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, ఎంఆర్ఐ వైద్యసేవలందిస్తున్నారు.

### సౌకర్యాలు..

రోగులకు వైద్యసేవలందించడంతోపాటు వారికి ప్రత్యేకమైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలోని బెడ్‌షీట్లను శుభ్రం చేసేందుకు లాండ్రీ, వాటిని స్టెరిలైజేషన్ చేసేందుకు సీఎస్ఎస్‌డీ, భోజనం అందించేందుకు డైట్ విభాగం, ఎలక్ట్రిక్ పనులకు వర్క్‌షాపు, నివేదికలను పొందుపరిచేందుకు ఎంఆర్‌డీ, మందులను అందించేందుకు ఫార్మసీ ఏర్పాటు చేశారు. ఈ పనులను పర్యవేక్షించేందుకు అడ్మినిస్ట్రేషన్ విభాగంతో ఆస్పత్రిని నిత్యం పర్యవేక్షిస్తున్నారు.

సాక్షి MGM Weekend
ఆదివారం | ఆగస్టు | 20 | 2017

# సదా మీ...

వరంగల్ మహాత్మాగాంధీ మెమోరియల్ (ఎంజీఎం హెచ్) ఆస్పత్రి దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందు తోంది. 62 ఏళ్ల క్రితం ఏర్పాటైన దవాఖానా బడుగు, బలహీన వర్గాల ప్రజలను అక్కున చేర్చుకుంటూ వైద్య సేవలందిస్తోంది. ఆపదకాలంలో వస్తున్న బాధితులకు, ప్రమాదాల్లో గాయపడుతున్న క్షతగాత్రులకు, దీర్ఘకాలిక వ్యాధులతో సతమతమవుతున్న వారికి 'నేనున్నానని.. మీకేంకాదని..' అంటూ భరోసా కల్పిస్తోంది. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రజలకు అండగా నిలుస్తోంది. ఇక్కడి వైద్య నిపుణులు అత్యాధునిక పరికరాలతో ఎంతో మందికి ప్రాణం పోస్తున్నారు. సదా మీ సేవలో అంటూ ఆహ్వానం పలుకుతున్నారు. ఎంజీఎంలోని వసతులు, సౌకర్యాలు, పరికరాలు, ల్యాబ్‌లు, సిబ్బంది, డాక్టర్ల సేవలపై 'సాక్షి' ప్రత్యేక కథనం. **- ఎంజీఎం**



## రోగ నిర్ధారణకు.. ఆధునిక హంగులు

ఎంజీఎం ఆస్పత్రికి వచ్చే రోగులకు అధునిక పరికరాలతో వివిధ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రోగుల రక్త పరీక్షల కోసం ప్రత్యేక ల్యాబ్ సౌకర్యం ఏర్పాటు చేయగా, స్కానింగ్ సేవల కోసం సిటీ, ఎంఆర్ఐ యూనిట్ పీపీపీ పద్ధతిలో అమలులోకి తెచ్చారు. అలాగే రేడియాలజీ విభాగం ద్వారా ఎక్స్‌రే, కలర్ డాప్లార్, అల్ట్రాసౌండ్‌వంటి పరీక్షలను నిర్వహిస్తూ రోగులకు సేవలందిస్తున్నారు.





## క్యాజువాలిటీలో అత్యవసర సేవలు

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలోని క్యాజువాలిటీ విభాగం ద్వారా రోగులకు 24 గంటల పాటు అత్యవసర వైద్యసేవలందిస్తారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు ఓపీ విభాగం ద్వారా డాక్టర్లు, సిబ్బంది సేవలందిస్తారు. అనంతరం క్యాజువాలిటీలో పనిచేస్తారు. ఈ విభాగంలో ప్రాణపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్న వారు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులు, పురుగుల మందు సేవించిన బాధితులు పెద్దఎత్తున వస్తుంటారు. సీఎంఓ(క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్) నిత్యం సేవలందిస్తుంటారు.






## ఎమర్జెన్సీ ఎక్స్‌రే

ఎంజీఎం ఆస్పత్రిలోని క్యాజువాలిటీ విభాగానికి వివిధ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన రోగులకు ఎమర్జెన్సీ ఎక్స్‌రే విభాగం ద్వారా ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి వైద్యసేవ లందిస్తుంటారు.

## 20 పడకలతో ప్రత్యేక పర్యవేక్షణ..

ఆస్పత్రిలోని క్యాజువాలిటీ విభాగంలోని మెడికల్ అబ్జర్వేషన్‌లో 10 పకడలు, సర్జికల్ అబ్జర్వేషన్ 10 పడకలను అందుబాటులో ఉన్నాయి. ఈ రెండు వార్డుల సాయంతో రోగుల పరిస్థితిని గమనిస్తూ వారి వ్యాధిని బట్టి డ్యూటీ మెడికల్ ఆఫీసర్(డీఎంఓ), డ్యూటీ సర్జికల్ ఆఫీసర్ (డీఎస్ఓ), అర్థోపెడిక్ వైద్యులకు రెఫర్ చేస్తుంటారు.

## ఎమర్జెన్సీ ల్యాబ్...

క్యాజువాలిటీకి వచ్చే రోగులకు అత్యవసరంగా నిర్వహించే రక్త పరీక్షల కోసం ప్రత్యేకంగా ఎమర్జెన్సీ ల్యాబ్‌ను సైతం అందుబాటులో ఉంటుంది. ఈ ల్యాబ్ ద్వారా రోగికి అత్యవసరమైన శస్త్రచికిత్సలు చేయాల్సిన వచ్చిన సందర్భంలో చేయాల్సిన రక్త పరీక్షలు నిర్వహిస్తారు.

## స్కానింగ్ సేవలు..

క్యాజువాలిటీలో అపెండిసైటిస్ లాంటి కడుపునొప్పితో బాధపడుతున్న వచ్చే రోగులకు అల్ట్రాసౌండ్ పరీక్షలు సైతం నిర్వహిస్తారు. కడుపు నొప్పి తీవ్రంగా ఉన్న వ్యక్తులకు స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తారు.

## లిక్విడ్ ప్లాంట్‌తో మెరుగైన ఆక్సిజన్

వెయ్యి పడకల ఎంజీఎం ఆస్పత్రిలో లిక్విడ్ ఆక్సీజన్ ప్లాంట్ ద్వారా అత్యవసర వార్డులకు మెరుగైన ఆక్సిజన్ సరఫరా చేస్తున్నారు. 5 వేల లీటర్ల ఆక్సీజన్ ట్యాంక్ ద్వారా ఆస్పత్రిలోని ఏఎంసీ, ఐఎంసీ, ఆర్ఐసీయూ, పీఐసీయూ, ఐసీఎస్‌యూ, ఎస్ఐసీయూ వంటి వార్డులకు సరఫరా జరుగుతోంది. ట్యాంక్‌లో ఉన్న ఆక్సీజన్ లెవల్ 2,500 లీటర్లకు తగ్గగానే సరఫరా చేయాల్సిందిగా సంబంధిత కాంట్రాక్టర్‌కు అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగుసార్లు ట్యాంక్‌లో ఆక్సీజన్ రీఫిల్లింగ్ చేస్తూ రోగులకు ఆక్సిజన్ కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అంతేగాక ఆక్సీజన్ పైపులేని మెడిసిన్ వార్డులకు సిలిండర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. సిలిండర్ల ద్వారా జరిగే ఆక్సీజన్ సరఫరా కంటే లిక్విడ్ ప్లాంట్ ద్వారా సరఫరా మెరుగ్గా జరుగుతుందనే ఉద్దేశంతో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆస్పత్రిలో 2013లో ఈ ప్లాంట్‌ను అందుబాటులోకి తెచ్చారు.

## రోగనిర్ధారణ పరీక్షలు



రోగులకు అత్యాధునిక పరికరాలతో రక్తపరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆస్పత్రిలో 91వ గదిలో ల్యాబ్‌లో ఓపీ విభాగానికి వచ్చే రోగులకు రక్తపరీక్షలు చేస్తున్నారు.

## పాథాలజీ

ఎంజీఎం ఆస్పత్రిలో రూమ్ నంబర్ 91లో పాథాలజీ ల్యాబ్ ద్వారా రోగులకు సంబంధించిన బ్లడ్, యూరిన్, క్యాన్సర్, బయాప్సి, ప్లేట్‌లెట్స్ వంటి రక్తపరీక్షలను నిర్వహిస్తారు. ముఖ్యంగా శస్త్రచికిత్సలు చేసే ముందు నిర్వహించే పీటీ, ఏపీటీటీ పరీక్షలను సైతం పాథాలజీ ల్యాబ్‌లో నిర్వహిస్తారు. ప్రభుత్వం ఇటీవల పాథాలజీ విభాగానికి సుమారు రూ.9 లక్షల విలువ చేసే బ్లడ్ సెల్ కౌంట్ మిషన్‌ను సైతం అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా రక్తకణాల సంఖ్య, హిమోగ్లోబిన్‌వంటి నివేదికలను త్వరితగతిన పొందవచ్చునని వైద్యులు పేర్కొంటున్నారు.

**చికిత్స పొందిన రోగుల సంఖ్య**

| | సంవత్సరంలో | రోజుకు సగటున |
|---|---|---|
| 2015 | 13,2190 | 424 |
| 2016 | 12,6800 | 406 |
| 2017(జూలై) | 70,600 | 388 |

## మైక్రోబయాలజీ


ఆస్పత్రిలో ల్యాబ్‌లో అతిముఖ్యమైన విభాగం మైక్రోబయాలజీ విభాగం. ఈ విభాగంతో రోగులకు ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు వారి రక్తాన్ని పరీక్షించి ఏ రకమైన చికిత్స అందించాలో నిర్ధారిస్తారు. ఈ విభాగంలో వైరల్ ఇన్‌ఫెక్షన్, ఫంగల్ ఇన్‌ఫెక్షన్, టైఫాయిడ్, టిబి, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ, పోలియో, హెచ్ఐవీ, హెచ్‌బీఎస్‌ఏజీ, సీడీ4 కౌంట్ వంటి రక్తపరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ విభాగంలో టీబీ పరీక్షను రెండు గంటల్లో నిర్ధారించేందుకు రూ.6 లక్షల విలువ చేసే సీబీ నాట్ పరికరాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో టీబీ నిర్ధారణ సులువుగా చేయవచ్చని వైద్యులు పేర్కొంటున్నారు.

| | సంవత్సరంలో | రోజుకు సగటున |
|---|---|---|
| 2015 | 38,036 | 122 |
| 2016 | 54,716 | 175 |
| 2017(జూలై) | 35,341 | 194 |

## బయో కెమిస్ట్రీ

ఈ విభాగం ద్వారా ఆస్పత్రికి వచ్చే రోగుల ఎలక్ట్రోలైట్స్, షుగర్, క్రియాటీన్, డయాలసిస్ రోగుల రక్తపరీక్షలు, ఎల్ఎఫ్‌టీ, కార్డియాలజీ రోగుల ప్రొఫైల్ వంటి రక్తపరీక్షలు నిర్వహిస్తారు. ఈ విభాగానికి రోగుల తాకిడి ఎక్కువగా ఉండడంతో ప్రభుత్వం రెండునెలల క్రితం కోటి 20 లక్షల విలువ చేసే పుల్లీ ఆటోమెటల్ బయో-కెమిస్ట్రీ ఆనలైజర్ పరికరాన్ని అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా గంటలోపు 500 మంది రోగుల రక్తాన్ని పరీక్షించవచ్చునని వైద్యులు పేర్కొంటున్నారు.

| | సంవత్సరంలో | రోజుకు సగటున |
|---|---|---|
| 2015 | 1,83,106 | 587 |
| 2016 | 1,95,045 | 625 |
| 2017(జూలై) | 1,21,942 | 670 |



## సీటీ, ఎంఆర్ఐ సే...

మహాత్మాగాంధీ మెమోరియ... ప్రజలకు మెరుగైన సేవలంది... పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం... ఎంఆర్ఐ స్కానింగ్ సేవలను... తెచ్చారు. ఈ పద్ధతి ద్వారా... పేషెంట్ అడ్మిట్ పొందిన రో... ఉచితంగా సీటీ, ఎంఆర్ఐ సే...


## రేడియాలజీ విభాగం

రేడియ... లకు ... సేవల... అంద... డిజిట...




## కార్పొరేట్‌కు దీటుగా పిడియాట్రిక్ సేవలు

నాలుగు జిల్లాల ప్రజలకు అండగా నిలుస్తోన్న ఎంజీఎం ఆస్పత్రిలో శిశు మరణాలను అరికట్టేందుకు కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా పిడియాట్రిక్ విభాగంలో వైద్య చికిత్సలు అందిస్తున్నారు. 2012 సెప్టెంబర్‌లో మంజూరైన 20 పడకల నవజాత శిశు సంరక్షణ కేంద్రం ద్వారా వేల సంఖ్యలో శిశువులకు వైద్య చికిత్సలు అందిస్తున్నారు. 20 వార్మర్లు, 10 వెంటిలెటర్ల, 7 సిపాక్ మిషన్లతోపాటు 30 మంది సిబ్బంది 24 గంటల పాటు సేవలందిస్తున్నారు. సంవత్సర కాలంలో 5వేలకు పైగా శిశువులను సురక్షితంగా తల్లుల ఒడికి చేర్చారు.



## 10 వెంటిలెటర్లతో..

2012లో ఆక్సిజన్ అందక పెద్ద ఎత్తున... ఎంజీఎం పిడియాట్రిక్ విభాగంలో 10... చ్చారు. పుట్టగానే శ్వాస అందని చిన్నా... ప్రాణాలను కాపాడుతున్నారు. ప్రైవేట్... అందించాలంటే రోజుకు రూ.12వేలు... జిల్లాలైనా ఖమ్మం, కరీంనగర్, ఆదిలా... పాటు సిపాక్, వార్మర్లతో కలిపి అత్యా... అందిస్తూ పేదల ప్రజల మన్ననలు పొ...

MGM
సాక్షి Weekend
ఆదివారం | ఆగస్టు | 20 | 2017



ఓపీ గదుల వద్ద రోగుల సందడి

# ం సేవలో..





| సంవత్సరం | సిటీ స్కాన్ | రోజుకు సగటున |
|---|---|---|
| 2015 | 7,936 | 22 |
| 2016 | 11,061 | 31 |
| 2017(జూలై) | 6,558 | 31 |

| సంవత్సరం | ఎంఆర్ఐ | రోజుకు సగటున |
|---|---|---|
| 2015 | 3,966 | 11 |
| 2016 | 8,796 | 24 |
| 2017(జూలై) | 4,377 | 21 |

వలు

ల్ ఆస్పత్రిలో పేద
ించేందుకు 2011లో
(పీపీపీ)తో సీటీ,
అందుబాటులో
ఆస్పత్రిలో ఇన్
ోగులకు మాత్రమే
సేవలను అందిస్తు

న్నారు. ఈ సేవల నిర్వహణకు మెడాల్ డయాగ్న స్టిక్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఏడు సంవత్సరాల ఒప్పందంలో భాగంగా మెడాల్ డయాగ్న స్టిక్ ద్వారా పేద రోగులకు ఈ సేవలందిస్తు న్నారు. రోజూ సుమారు 30 మంది రోగుల సీటీ స్కానింగ్, 24 మందికి ఎంఆర్ఐ స్కానింగ్ సేవ లను అందిస్తున్నారు.

ూలజీ విభాగం ద్వారా ఆస్పత్రిలోని రోగు
ఎక్స్‌రే, ఆల్ట్రా సౌండ్, కలర్ డాప్లార్ ద్వారా
ందిస్తున్నారు. రూ.కోటి 70 లక్షలు వెచ్చించి
ుబాటులోకి తెచ్చిన ఈ పరికరం ద్వారా
ల్ ఎక్స్‌రే సేవలతో మెరుగైన వైద్యం

అందిస్తున్నారు. అల్ట్రాసౌండ్ పరికరాలతో అప్‌డామింగ్ స్కానింగ్, చెస్ట్, బ్రెస్ట్ వంటి స్కానింగ్‌లు చేస్తూ రోగ నిర్ధారణ చేపడుతున్నారు. కలర్ డాప్లర్ ద్వారా ప్రత్యేకంగా నరాల రోగ నిర్ధారణ చేస్తూ మెరుగైన సేవలందిస్తున్నారు.



## రోగులకు నాణ్యమైన భోజనం

ఎంజీఎం ఆస్పత్రిలో ఇన్‌పేషంట్ ద్వారా ఆస్పత్రిలోని వివిధ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులకు నాణ్యమైన భోజనాన్ని సైతం అందిస్తున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం కోడి గుడ్డు, అరటిపండుతోపాటు కూర, సాంబార్‌తో కూడిన ఆహారాన్ని ఇస్తున్నారు. రాత్రి వేళ కూర, సాంబార్‌తోపాటు కోడి గుడ్డుతో కూడిన భోజనాన్ని అందిస్తున్నట్లు డైట్ అధికారి తెలిపారు. అంతేకాకుండా షుగర్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు పుల్కాలు ఇస్తున్నారు. పీడియాట్రిక్ విభాగంలో చికిత్స పొందుతున్న నెలలోపు చిన్నారులకు పాలను అందిస్తున్నారు. శిశువుల తల్లులకు హైప్రోటీన్ డైట్‌లో భాగంగా సాధారణంగా అందించే ఆహారంతోపాటు రెండు అరటిపండ్లు, రెండు కోడి గుడ్లు, పుల్కాలు అదనంగా అందిస్తూ వారిలో పోషకవిలువలు పెరిగేలా ఆహారం అందిస్తున్నారు.

## ప్రణాళికాబద్ధంగా సరఫరా

ఎంజీఎం ఆస్పత్రిలో మెడికల్, సర్జరీ, ఆర్థోపెడిక్‌తోపాటు సూపర్‌స్పెషాలిటీ విభాగాలైనా 32వార్డులో చికిత్సపొందుతున్న రోగులకు క్రమం తప్పకుండా ఆహారాన్ని అందిస్తుంటారు. ప్రతి వార్డులో చికిత్సపొందుతున్న రోగుల సంఖ్య ఆయా వార్డు నర్సులు తెలిపే ఇండెంట్ ప్రకారం మరుసటి రోజు ఆస్పత్రిలోని కిచెన్ విభాగంలో భోజనాన్ని తయారు చేస్తున్నారు. ఇందులో మిల్క్ డైట్, హైప్రోటీన్, డయాబెటిక్ వంటి ప్రత్యేక డైట్‌లను పేర్కొంటూ ఇండెంట్ అందిస్తూ ప్రకారం అందిస్తున్నారు. 32వార్డులో రోజూ 800 నుంచి 900 మందికి ఆస్పత్రి డైట్ విభాగం ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నారు.

## నాలుగు ఆపరేషన్ థియేటర్లు..

రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో పాటు పలు ఘటనల్లో ఆస్పత్రికి వచ్చే క్షతగాత్రులకు అత్యవసరంగా శస్త్రచికిత్సలు నిర్వహించే క్యాజువాలిటీ విభాగంలో నాలుగు ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోఉంటాయి. వీటి ద్వారా రోగులకు అవసరమైన అత్యవసర శస్త్రచికిత్సలు చేస్తుంటారు.

## సేవలకు గుర్తింపుగా ఎన్‌ఎన్‌ఎఫ్ సర్టిఫికేషన్

ఎంజీఎం ఆస్పత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రం ద్వారా అందుతున్న సేవలకు గుర్తింపుగా నేషనల్ నియోనెటాలజీ సర్టిఫికేషన్ సైతం లభించింది.









ు శిశుమరణాలు సంభవించిన క్రమంలో
) వెంటిలైటర్లను అందుబాటులోకి తీసుకువ
్నరులకు వెంటిలైటర్ల ద్వారా అందిస్తూ
ఆస్పత్రుల్లో వెంటిలైటర్ల ద్వారా చికిత్స
చెల్లించాల్సి ఉంటుంది. ఉత్తర తెలంగాణ
ాబాద్, వరంగల్ ప్రాంతాల్లో వెంటిలైటర్లతో
ధునిక పరికరాలతో ఉచితంగా వైద్యం
ొందుతోంది.

### సిపాక్ సౌకర్యంతో..

తక్కువ రోజుల్లో తక్కువ బరువుతో పుట్టిన పిల్లల్లో ఊపిరితిత్తుల్లో సమస్య తలెత్తితే శ్వాస అందదు. రోజులు తక్కువగా ఉన్న శిశువుల్లో అలివిలోవై పొర ఏర్పడకపోవడం వల్ల శ్వాస ఆడదు. అలాంటి సమయాల్లో వెంటనే శిశువుకు వెంటిలైటర్లతోపాటు సిపాక్ పరికరాలను ఉపయోగించి కృత్రిమ శ్వాస అందించాల్సి ఉంటుంది. నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో 7 సిపాక్ మిషన్లతో రోజు పదుల సంఖ్యలో శిశువు మరణాలను అరికడుతున్నారు.

### 20 వార్మర్లతో 70 మందికి చికిత్సలు

ఆస్పత్రిలోని నవజాత శిశు సంరక్షణకేంద్రానికి కరీంనగర్‌తో పాటు సీకేఎం, జీహెచ్‌ఎం ఆస్పత్రుల్లో సంరక్షణ కేంద్రాలు ఉన్నప్పటికీ పరిస్థితి విషమంగా ఉన్న శిశువులను ఎంజీఎంకే తరలిస్తుంటారు. ఈ క్రమంలో ఆస్పత్రిలో 20 పడకలు(వార్మర్లు) ఉన్నప్పటికీ 70 మందికి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. అలాగే పిడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ తోపాటు జనరల్ వార్డులో చికిత్స అందించే చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

### వారానికి రెండు రోజులు ఉండే ఓపీ విభాగాలు

సూపర్‌స్పెషాలిటీ విభాగాలు

**ఒక్క రోజు చికిత్సపొందే రోగుల సంఖ్య**

| | |
|---|---|
| గ్యాస్ట్రో ఎంట్రాలజీ (సోమ, గురు) | 60 |
| ప్లాస్టిక్ సర్జరీ (సోమ, గురు) | 12 |
| కార్డియాలజీ (సోమ, గురు) | 250 |
| నెఫ్రాలజీ (మంగళ, శుక్ర) | 13 |
| న్యూరోసర్జరీ (మంగళ, శుక్ర) | 80 |
| న్యూరోఫిజీషియన్ (మంగళ, శుక్ర) | 100 |
| యురాలజీ (మంగళ, శుక్ర) | 78 |
| క్యాన్సర్ | 16 |

సాక్షి MGM Weekend
ఆదివారం | ఆగస్టు | 20 | 2017

# 18 వైద్య విభాగాలు

**ఎంజీఎం:** ఆస్పత్రిలో ఓపీ విభాగానికి వచ్చే రోగుల తోపాటు ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యే ఇన్‌పేషంట్లకు 18 విభాగాలతో వైద్య సేవలందిస్తున్నారు. ఆస్పత్రిలో స్పెషాలిటీ వైద్యంతోపాటు సూపర్‌స్పెషాలిటీ సేవలు సైతం అందుతున్నాయి.

### మెడిసిన్ విభాగం

ఎంజీఎం ఆస్పత్రిలోని మెడిసిన్ విభాగం ద్వారా 11 వార్డులతో వైద్యసేవలందిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా అత్యవసర వార్డులైన ఆక్యుట్ మెడికల్ కేర్ యూనిట్(ఏఎంసీ), ఇంటర్మీడియట్ మెడికల్ కేర్ యూనిట్(ఐఎంసీ) ద్వారా 44 పడకలతో నిత్యం 24 గంటల పాటు వైద్యులు పర్యవేక్షిస్తూ ప్రాణపాయ స్థితిలో ఉన్న రోగులకు వైద్యసేవలందిస్తున్నారు. అలాగే ప్రభుత్వాస్పత్రిలో ఆరోగ్య శ్రీ రోగులకు మెరుగైనా సేవలందించేందుకు ఓ ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు. ఫిమేల్ ఫీవర్ వార్డు(ఎఫ్ఎఫ్‌డబ్ల్యూ), మేల్ ఫీవర్‌వార్డు(ఎంఎఫ్‌డబ్ల్యూ), ఫిమేల్‌మెడికల్–1(ఎఫ్ఎం–1), ఎఫ్ఎం–1(ఎఫ్ఎం–2), ఎఫ్ఎం–3(ఎఫ్ఎం–3), మేల్ మెడికల్ ఈస్టు (ఎంఎంఈ), మేల్ మెడికల్ వేస్ట్ (ఎంఎండబ్ల్యూ), న్యూమేల్ మెడికల్ వేస్ట్(ఎన్ఎంఎండబ్ల్యూ)వార్డుల్లో 180 పడకలతో వైద్యం అందుతోంది. ఈ వార్డులన్నీ 1955లో నిర్మించిన భవనం లోనే కొనసాగుతున్నాయి.

### మెడికల్ ఓపీ

ఎంజీఎం ఆస్పత్రిలో ప్రతి రోజు మెడిసిన్ విభాగం ఓపీ ద్వారా 400 మంది వైద్య చికిత్సలు పొందుతుంటారు. ఈ విభాగం ఏడు యూనిట్లతో కొనసాగుతోంది. అయితే ప్రస్తుతం ఆరు యూనిట్లకు సంబంధించిన వైద్య సిబ్బంది మాత్రమే ఉన్నారు.



**సిబ్బంది వివరాలు**

| | మంజూరు | ఉన్న సంఖ్య | వెకెన్సీ |
|---|---|---|---|
| ప్రొఫెసర్ | 7 | 6 | 1 |
| అసోసియేట్ | 7 | 4 | 3 |
| అసిస్టెంట్ | 14 | 7 | 7 |



## ఓపీ గదులు

ఎంజీఎం ఆస్పత్రిలో పాత భవనంలో ఓపీ విభాగాన్ని నిర్వహిస్తున్నారు. మొత్తం ఈ విభాగం ద్వారా 40 క్లినికల్‌కు సంబంధించి వైద్యసేవలందిస్తున్నారు.

### ఓపీ విభాగం గ్రౌండ్ ఫ్లోర్‌లోని వివరాలు

| రూం నంబర్ | ఓపీ |
|---|---|
| 3 | ఈహెచ్ఎస్ |
| 4 | ఫార్మసీ |
| 5–10 | మెడిసిన్ |
| 11–13 | ఎముకల విభాగం |
| 19–25 | చెవి, ముక్కు, గొంతు విభాగం |
| 29 | వినికిడి యంత్రములు, సరఫరా కేంద్రం |
| 30–36 | శస్త్రచికిత్స విభాగం |
| 37 | నెప్రాలజీ(మంగళ, శుక్రవారాలు) |
| 38 | ఈసీజీ |
| 39 | న్యూరాలజీ(మంగళ, శుక్రవారాలు) |
| 40 | ఈఈజీ, ఈఎంజీ, ఎన్‌సీవీ |
| 41 | గుండెజబ్బుల విభాగం (సోమ,గురువారాలు) |
| 42 | ఔషధ సూచన, సలహా, సమాచార కేంద్రం (క్లినికల్ ఫార్మసీ) |
| 47 | క్లినికల్ ల్యాబొరేటరీ అండ్ సాంపుల్ కలెక్షన్ సెంటర్ |
| 97 | ఫిజియోథెరపీ విభాగం |

### మొదటి అంతస్తులో...

| | |
|---|---|
| 101 | బ్లడ్‌బ్యాంక్ |
| 102–103 | ఐసీటీసీ |
| 107 | యురాలజీ(మంగళ, శుక్రవారాలు) |
| 107 | ప్లాస్టిక్ సర్జరీ(సోమ, గురువారాలు) |
| 108–109 | ఏఆర్‌టీ సెంటర్ |
| 110 | ఎండోస్కోపి రూం |
| 111 | గ్యాస్ట్రో ఎంట్రాలజీ (సోమ, గురువారాలు) |
| 112 | న్యూరోసర్జరీ(మంగళ, శుక్రవారాలు) |
| 112 | సిటీసర్జరీ(సోమ, గురువారాలు) |
| 114–121 | చర్మవ్యాధుల విభాగం |
| 125 | మానసిక వ్యాధుల విభాగం |
| 126 | ఆరోగ్య శ్రీ ఫార్మసీ |
| 127–134 | దంత వ్యాధుల విభాగం |

## 24 గంటలపాటు పర్యవేక్షణ



ఎంజీఎం ఆస్పత్రిలో మెడిసిన్ విభాగంలో 180 పడకలతో మెరుగైన సేవలందిస్తున్నాం. మెడిసిన్ విభాగ పరిధిలోని ఏఎంసీ, ఐఎంసీ విభాగాలను నిత్యం 24 గంటల పాటు పర్యవేక్షిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు అత్యవసర చికిత్సలు అందిస్తున్నాం. అంతే కాకుండా కార్డియాలజీ విభాగంలో హృద్రోగులకు వైద్యచికిత్సలు అందిస్తున్నాం. **- డాక్టర్ రమేశ్, మెడిసిన్ విభాగాధిపతి**

## ఓపీ వివరాలు

**ఎంజీఎం :** ఎంజీఎం ఆస్పత్రిలో 40 క్లినకల్ ఓపీల ద్వారా వేలాది మంది రోగులు నిత్యం చికిత్స పొందుతున్నారు. అయితే ఈ సంఖ్య ప్రతీ సంవత్సరం పెరుగుతూ వస్తోంది. 2015 సంవత్సరంలో రోజువారీ ఓపీ విభాగంలో చికిత్స పొందే రోగుల సంఖ్య 1,910 ఉండగా 2016 సంవత్సరంలో ఆ సంఖ్య 2,870కి చేరింది. 2017 జూలై వరకు చికిత్స పొందిన రోగుల వివరాలను పరిశీలిస్తే ఓపీ సంఖ్య రోజుకు 2800కు తగ్గకుండా ఉంటోంది.

**ఓపీ విభాగం :**

| | |
|---|---|
| 2015(జనవరి–డిసెంబర్) | 5,96,777 |
| 2016(జనవరి–డిసెంబర్) | 8,98,575 |
| 2017(జూలై వరకు) | 3,66,868 |

### అత్యవసర విభాగం...

ఎంజీఎం ఆస్పత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్యసేవలందించిన అనంతరం ఎమర్జెన్సీ(అత్యవసర విభాగం) ద్వారా వైద్య సేవలందిస్తారు. ఇందులో భాగంగా నిత్యం 400లకు పైగా రోగులకు వైద్యసేవలందిస్తున్నారు.

**క్యాజువాలిటీలో నిత్యం చికిత్స పొందే రోగులు**

| | |
|---|---|
| 2015 | 463 |
| 2016 | 512 |
| 2017(జూలై) | 500 |

**సంవత్సర కాలంలో..**

| | |
|---|---|
| 2015(జనవరి–డిసెంబర్) | 1,66,683 |
| 2016(జనవరి–డిసెంబర్) | 1,84,157 |
| 2017(జూలై వరకు) | 500 |

## జనరల్ సర్జరీ విభాగం..

ఎంజీఎం ఆస్పత్రిలోని స్పెషాలిటీ విభాగాల్లో సర్జరీ విభాగానికి సైతం రోగుల తాకిడి ఎక్కువగా ఉంటోంది. ఆస్పత్రిలో ప్రతి రోజు జనరల్ సర్జన్ విభాగంలోని ఆరు వార్డుల్లో 180 పడకలతో పేద రోగులకు వైద్యసేవలందిస్తున్నారు.

| వార్డు | పేరు |
|---|---|
| ఫిమేల్ సర్జికల్ వార్డు | ఎఫ్ఎస్‌డబ్ల్యూ |
| ఇంటెన్సివ్ కేర్ సర్జికల్ యూనిట్ | ఐసీఎస్‌యూ |
| మేల్ సర్జికల్ ఈస్టు | ఎంఎస్ఈ |
| మేల్ సర్జికల్ వెస్ట్ | ఎంఎస్‌డబ్ల్యూ |
| న్యూమేల్ సర్జికల్ వెస్ట్ | న్యూఎంఎస్‌డబ్ల్యూ |
| సూపర్ స్పెషాలిటీ | ఐసీయూ |

## ఐపీ విభాగం

ఎంజీఎం ఆస్పత్రిలో ఇన్‌పేషంట్ విభాగంలో రోజుకు 150 మంది అడ్మిట్ అవుతూ వైద్యం పొందుతుంటారు. మొత్తం 32 వార్డుల్లో నిత్యం సుమారు 800 మందికి పైగా రోగులకు వైద్యులు సేవలందిస్తున్నారు.

**ప్రతి రోజు ఐపీ...**

| | |
|---|---|
| 2015 | 152 |
| 2016 | 151 |
| 2017(జూలై) | 149 |

**సంవత్సరంలో..**


| | |
|---|---|
| 2015 | 54,608 |
| 2016 | 54,212 |
| 2017 (జూలై) | 31,243 |

## ఎంజీఎం ఆస్పత్రిలో విభాగాల వారీగా పడకలు

| డిపార్టుమెంట్ | పడకలు |
|---|---|
| మెడిసిన్ | 180 |
| సర్జరీ | 180 |
| పిడియాట్రిక్స్ | 90 |
| ఆర్థోపెడిక్స్ | 90 |
| ఈఎన్‌టీ | 60 |
| ఎమర్జెన్సీ | 20 |
| పెయింగ్‌రూమ్స్ | 10 |
| గ్యాస్ట్రోఎంట్రాలజీ | 20 |
| న్యూరాలజీ | 20 |
| ఎండోక్రైనాలజీ | 20 |
| కార్డియాలజీ | 20 |
| నెప్రాలజీ | 20 |
| డెర్మటాలజీ | 20 |
| సైకియాట్రి | 20 |
| రేడియోథరెపీ | 10 |
| డెంటల్ | 10 |
| ఐడీ వార్డు | 20 |
| ప్లాస్టిక్ సర్జరీ | 40 |
| పిడియాట్రిక్ సర్జరీ | 20 |
| న్యూరోసర్జరీ | 20 |
| సిటీ సర్జరీ | 20 |
| యూరాలజీ | 20 |
| డిసాస్టర్‌వార్డు | 40 |

**అత్యవసర వార్డులు..**

| | |
|---|---|
| ఏఎంసీ | 22 |
| ఐఎంసీ | 22 |
| ఐసీఎస్‌యూ | 36 |
| ఐసీసీయూ | 8 |
| ఆర్ఐసీయూ | 8 |
| సీటీఐసీయూ | 8 |
| ఎస్ఎస్ఐసీయూ | 16 |








## విభాగాల వారీగా సిబ్బంది వివరాలు

| విభాగం | సిబ్బంది |
|---|---|
| వైద్యులు | 80 |
| హెడ్‌నర్సు | 63 |
| నర్సింగ్‌ట్యూటర్ గ్రేడ్ | 1 |
| నర్సింగ్‌ట్యూటర్ గ్రేడ్–2 | 16 |
| సిస్టర్ ట్యూటర్ | 2 |
| పబ్లిక్‌హెల్త్ నర్సు(ఎన్/టీ) | 1 |
| పబ్లిక్‌హెల్త్‌నర్సు | 1 |
| ఫార్మసిస్టు గ్రేడ్–1 | 2 |
| ఫార్మసిస్టు గ్రేడ్–2 | 12 |
| ఎంపీహెచ్ఎ(ఎఫ్) | 2 |
| ఎంపీహెచ్ఈఓ(ఎం) | 1 |
| ఎంఎస్‌డబ్ల్యూ గ్రేడ్–1 | 1 |
| ఎలక్ట్రీషియన్ గ్రేడ్–1 | 1 |
| ఎలక్ట్రీషియన్ గ్రేడ్–2 | 2 |
| పారామెడికల్ | 55 |
| స్టాఫ్ నర్సు | 338 |
| ఎంఏఎన్ఓ | 63 |
| ఎఫ్ఎన్ఓ | 41 |
| మినిస్టీరియల్ సిబ్బంది | 53 |
| ఔట్‌సోర్సింగ్ సిబ్బంది | 150 |
| సెక్యూరిటీ, శానిటేషన్ | 200 |
| **మొత్తం** | **1,085** |



## పేదలకు మెరుగైన సేవలే లక్ష్యం..



ఎంజీఎం ఆస్పత్రిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం. ముఖ్యంగా ఆస్పత్రిలో భవనాలు, పరికరాలు, సిబ్బంది, ఔషధాల సరఫరాపై దృష్టి సారించి.. ప్రతి రోగికి పూర్తిస్థాయిలో వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆస్పత్రిలో మెరుగైన సేవలకు సంబంధించి పరికరాల కొనుగోళ్లకు ఎంజీఎం హాస్పిటల్ ఫోరం అనే వెబ్‌సైట్ ప్రారంభించాం. ఇలా.. ఆస్పత్రి అభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించుకుంటున్నాం. వారం రోజుల్లో ఆస్పత్రిలో మెకానిజం లాండ్రీ ప్రారంభించడంతోపాటు ఆస్పత్రి ఆన్‌లైన్ విధానాన్ని సైతం అందుబాటులోకి తెస్తాం.

**- దొడ్డ రమేశ్, ఎంజీఎం సూపరింటెండెంట్**

## అత్యాధునిక పరికరాలతో రక్త పరీక్షలు..



ఆస్పత్రిలోని ల్యాబ్‌లో అత్యాధునిక పరికరాల ద్వారా రక్తపరీక్షలు నిర్వహిస్తున్నాం. ల్యాబ్‌లోని మూడు విభాగాల ద్వారా రక్తపరీక్షలు నిర్వహిస్తూ మెరుగైన వైద్యసేవలందించేలా చర్యలు తీసుకుంటున్నాం.

**- డాక్టర్ అన్వర్**

# వరంగల్‌లో టాస్క్ రీజినల్ సెంటర్

- ఉద్యోగాల కల్పనకు నైపుణ్యాల శిక్షణ
- సీఈఓ సుధీర్ అయ్యర్



సమావేశంలో మాట్లాడుతున్న టాస్క్ సీఈఓ సుధీర్ అయ్యర్


వీడియో ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

**హన్మకొండ:** వరంగల్‌లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) రీజినల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు టాస్క్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) సుధీర్ అయ్యర్ చెప్పారు. శనివారం హన్మకొండ నక్కలగుట్టలోని హోటల్ హరిత కాకతీయలో టాస్క్ ఆధ్వర్యంలో పరిశ్రమలు, మాల్స్, వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధుల సమావేశం జరిగింది. ముందుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న అవకాశాలు, ఏఏ రంగాల్లో, అంశాలపై ఎలాంటి శిక్షణ, మెలకువలో అవసరమో పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, హాస్పిటల్స్, మాల్స్, ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఉద్యోగావకాశాలు ఏ మేరకు ఉన్నాయో తెలుసుకున్నారు. అనంతరం టాస్క్ సీఈఓ మాట్లాడుతూ ఎమ్మెల్యే వినయభాస్కర్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి వరంగల్‌లో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారన్నారు. స్పందించిన మంత్రి టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. టాస్క్ వెబ్‌సైట్‌లో 75 రకాల ఉద్యోగాల సమాచారం ఉందన్నారు. యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. ఈ మేరకు టాస్క్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వినయభాస్కర్ మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటి వారంలో టాస్క్ సెంటర్‌ను మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు చెప్పారు. గతంలో వరంగల్ జిల్లాలో ఉన్న ఆజంజాహిమిల్లు సమైక్యాంధ్రలో మూసివేయడం జరిగిందన్నారు. టూరిజం సంబంధించిన ప్యాకేజీలు రూపొందించి కేంద్ర పర్యాటక శాఖ మంత్రికి అందించినట్లు తెలిపారు. ఆయా పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య సంస్థలకు చెందిన ప్రతినిధులు మాట్లాడుతూ జీఎస్టీ వచ్చిన తర్వాత అకౌంట్స్ నిర్వహణ అంతా ఆన్‌లైన్‌లో నిర్వహించాల్సి వస్తోందని చెప్పారు. ఇప్పటికిప్పుడు 2500 మందికి ఈ రంగంలో ఉద్యోగావకాశాలున్నాయన్నారు. గ్రానైట్ వంటి పరిశ్రమల్లో అధునాతన టెక్నాలజీతో కూడిన యంత్రాలు వస్తున్నాయన్నారు. అనంతరం టాస్క్ కార్యక్రమాలపై రూపొందించిన వీడియోను ప్రదర్శించగా ఈ ప్రదర్శనను ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ప్రారంభించారు. సమావేశంలో నెహ్రూ యువకేంద్రం జిల్లా కోఆర్డినేటర్ ఎంఏస్ మనోరంజన్, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ రుషికేష్, టాస్క్ ఓఎస్‌డీ సూర్యప్రకాశ్, నిట్ ప్రొఫెసర్ ఎస్ఆర్‌కే ప్రసాద్, కాకతీయ ఐటీ పార్కు మేనేజర్ కిరణ్ కుమార్, తెలంగాణ కాటన్ ఇండస్ట్రీస్ అసోషియేషన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఫోరం ఫర్ గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్, రోహిణి ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ‘గుండ్రాతి మడుగు’లో నిలిచిన పుష్‌పుల్ రైలు

**డోర్నకల్:** ఖమ్మం వైపు వెళ్తున్న గూడ్స్ రైలు ఓ బోగీకి సంబంధించిన కప్లింగ్ ఊడిపోవడంతో గార్ల రైల్వేస్టేషన్ సమీపంలో శనివారం గూడ్స్ రైలు నిలిచిపోయింది. గుండ్రాతిమడుగు(స్టేషన్) దాటి గార్ల సమీపిస్తుండగా ఓ బోగీకి సంబంధించిన కప్లింగ్ ఊడిపోవడంతో రైలు ఆగిపోయింది. దీంతో రైలు డ్రైవర్, గార్డు కప్లింగ్‌ను తాత్కాలికంగా సరిచేసి డోర్నకల్ రైల్వేస్టేషన్‌కు తీసుకొచ్చారు. స్టేషన్‌లో కప్లింగ్ ఊడిపోయిన బోగీని గూడ్స్ నుంచి తొలగించారు. ఈ ఘటనతో గూడ్స్ వెనుక వస్తున్న పుష్‌పుల్ రైలును గుండ్రాతిమడుగు స్టేషన్‌లో అరగంటపాటు నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందికి గురయ్యారు.

## గుమ్మడిదొడ్డి వీఆర్‌ఏ ఆత్మహత్య

**వాజేడు(భద్రాచలం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన వీఆర్ఏ గజ్జల లక్ష్మి(56) పురుగు మందు తాగి శనివారం ఆత్మహత్యకు పాల్పడింది. వాజేడు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ తెలిపిన ప్రకారం లక్ష్మి గుమ్మడిదొడ్డి గ్రామానికి వీఆర్ఏగా పనిచేస్తోంది. లక్ష్మి నాలుగేళ్లుగా మానసికంగా బాధ పడుతోంది. దీంతో శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగింది. కుటుంబసభ్యులు వెంటనే వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. లక్ష్మి కొడుకు గజ్జల రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కాజీపేట ఇండోర్ కోర్టులో క్రీడలు ప్రారంభం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డాక్టర్ రుక్మిణి

**కాజీపేట రూరల్:** కాజీపేట రైల్వే ఇండోర్ కోర్టులో శనివారం రెండో రూరల్ ఒలింపిక్ జిల్లా స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. వరంగల్ స్పోర్ట్స్ రెండవ రూరల్ జిల్లా స్థాయి ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14, 17, 19, 23 ఏళ్ల వయస్సు గల బాలబాలికల క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా ఉమెన్ ఒలింపిక్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ రుక్మిణీ కూరమేరి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలను అలవర్చుకోవాలన్నారు. రూరల్ ఒలింపిక్ రాష్ట్ర కార్యదర్శి దుబ్బ రాము మాట్లాడుతూ ఈ పోటీల్లో 14 ఏళ్ల లోపు 13 జట్లు, 17 ఏళ్ల లోపు 14 జట్లు, 19 ఏళ్ల లోపు 8 జట్లకు చెందిన బాలబాలికలు కబడ్డీ, ఖోఖోలో పాల్గొని ఆడాయని తెలిపారు. ఆదివారం వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తామని, ప్రతిభ కనబరిచిన వారిని ఈ నెల 26, 27న జరిగే రెండో రూరల్ ఒలింపిక్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు.

## అబిడ్స్ పోలీసులకు అర్షద్ మాలిక్ అప్పగింత


మాలిక్‌ను తీసుకుపోతున్న అబిడ్స్ పోలీసులు

**వరంగల్:** దేశద్రోహం, గూఢాచార్యం తదితర నేరాలకు పాల్పడి 14 ఏళ్ల జైలు శిక్ష అనుభవించిన పాకిస్తాన్‌కు చెందిన అర్షద్ మాలిక్‌ను వరంగల్ సెంట్రల్ జైలు నుంచి శనివారం విడుదల చేసి హైదరాబాద్ నుంచి వచ్చిన పోలీసు బృందానికి అప్పగించారు. పాకిస్తాన్‌కు చెందిన మహ్మద్ అర్షద్ మహమూద్ అలియాస్ అర్షద్ మాలిక్ దేశంలో ఉంటూ పాకిస్తాన్‌కు రహస్యాలు చేరవేస్తున్నాడన్న నేరంపై విశాఖ, వరంగల్ సెంట్రల్ జైళ్లలో 14 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించాడు. మాలిక్‌కు వేసిన జీవిత ఖైదు శిక్ష పూర్తి కావడంతో 16 ఆగస్టు 2016లో సెంట్రల్ జైలు నుంచి విడుదల చేశారు. జైలు శిక్ష పూర్తయినప్పటికి అతన్ని పాకిస్తాన్ పంపించే ఏర్పాట్లు పూర్తికాకపోవడంతో మాలిక్‌ను విడుదలైన వెంటనే మళ్లీ అదుపులోకి తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో వరంగల్ సెంట్రల్ జైలు అధికారులు మళ్లీ రిమాండ్ చేశారు. దౌత్యపరమైన అనుమతులు పూర్తి కావడంతో తాజాగా అర్షద్ మాలిక్‌ను పాకిస్తాన్ దేశానికి పంపించేందుకు వాఘా సరిహద్దులోని ఆ దేశానికి చెందిన సైనిక అధికారులకు అప్పగించాలని భారత హోంమంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులతో అబిడ్స్ పోలీసులకు శనివారం అతన్ని అప్పగిస్తున్నట్లు వరంగల్ సెంట్రల్ జైలు అధికారులు తెలిపారు. అర్షద్ మాలిక్‌ను అబిడ్స్ పోలీసులు వాఘా సరిహద్దులోని మన సైనిక అధికారుల సమక్షంలో పాకిస్తాన్ సరిహద్దు అధికారులకు అప్పగిస్తారని జైలు అధికారులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మందపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ మృతి


రాజు(ఫైల్)

**దుగ్గొండి(నర్సంపేట):** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మందపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ శనివారం మృతిచెందాడు. మండలంలోని మదిర గ్రామానికి చెందిన లొల్లాటి రాజు(35) నాలుగున్నరేళ్లుగా మందపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 15న తన మిత్రుడు ఒకరిని కొమ్మాలలో ద్విచక్రవాహనంపై దింపి తిరిగి ఇంటికి వస్తుండగా వరంగల్ వైపు వెళ్తున్న కారు కొమ్మాల శివారులో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో రాజు తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రాణాపాయ దశలో ఉన్న ఆయనను ఆస్పత్రికి తరలించగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మృతదేహాన్ని జెడ్పీటీసీ సుకినె రజితరాజేశ్వర్‌రావు, సొసైటీ చైర్మన్ ముత్యాలస్వామి, ఎంపీటీసీ కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు.

## సెంట్రల్ జైలు బంక్‌ను సందర్శించిన ఐఓసీఎల్ జీఎం


ఐఓసీఎల్ జీఎంకు బొకే అందజేస్తున్న సంపత్

**వరంగల్:** వరంగల్ సెంట్రల్ జైలు ఆవరణలోని పెట్రోల్ పంపును శనివారం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఐఓసీఎల్ జనరల్ మేనేజర్ జీవీ.రమణారావు సందర్శించారు. ఆయనకు జైలు సూపరింటెండెంట్ సంపత్, డిప్యూటీ జైలర్ శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెట్రోల్ పంపు ఆదాయం, వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ పోయడం వల్లనే రోజురోజుకు విక్రయాలు పెరుగుతున్నట్లు తెలిపారు. వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే రహదారిపై పెట్రోల్ పంపులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న విషయాలను సంపత్ జీఎంకు వివరించారు.

## సంక్షిప్తంగా

### పీజీ స్పాన్సర్డ్ సీట్ల దరఖాస్తుకు తుది గడువు ఆగస్టు 27

**కేయూ క్యాంపస్:** కాకతీయ యూనివర్సిటీ పీజీ కోర్సులలో స్పాన్సర్డ్ కోటా కింద పీజీ కోర్సులలో ప్రవేశాలకు ఈనెల 27 వరకు దరఖాస్తు చేసుకోవాలని కేయూ అడిషనల్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.వెంకయ్య శనివారం తెలిపారు. స్పాన్సర్డ్ కోటా కింద ఎంఎల్ఐఎస్సీలో 4 సీట్లు, ఎమ్మెస్సీ బాటనీలో 4 సీట్లు ఐదేళ్ల బయోటెక్నాలజీలో 6 సీట్లు , ఎమ్మెస్సీ ఐదేళ్ల కెమిస్ట్రీలో 6 సీట్లు, ఎంఎస్‌డబ్ల్యూ ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాలలో 10 సీట్లు ఉన్నాయని చెప్పారు. ఈ కోర్సుల్లో దరఖాస్తు చేసుకునేందుకు కేయూ పీజీ సెట్ 2017లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఏదేని సంబంధిత పరిశ్రమ, కంపెనీ నుంచి ఆమోదపత్రాన్ని జతపర్చాలన్నారు. ఫీజుల వివరాలను అడ్మిషన్ల డైరెక్టరేట్‌లో పొందవచ్చన్నారు.

### ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**కాజీపేట అర్బన్:** ఫారెస్ట్ రేంజ్, సెక్షన్, బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎండీ.నిసార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ అర్బన్, రూరల్, భూపాలపల్లి జయశంకర్, మహబూబాబాద్, జనగామ జిల్లాలకు చెందిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈనెల 21 నుంచి 31లోపు ఆన్‌లైన్‌లో tsbcstudycircles.cgg.gov. in అను వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 0870–2571192 నంబర్‌లో సమాచారం పొందవచ్చునని తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు 45 రోజుల పాటు స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.

### యువకుడి మృతిపై విచారణ


చెన్నారావుపేట బ్రాండీ షాపులోని సీసీ పుటేజీని పరిశీలిస్తున్న ఎస్సై జగదీష్

**చెన్నారావుపేట(నర్సంపేట):** అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన యువకుడి కేసులో ఎస్సై కూచిపూడి జగదీష్ శనివారం విచారణ చేపట్టారు. ఈ మేరకు చెన్నారావుపేటలోని ఆయా షాపుల్లో ఉన్న వీడియో పుటేజ్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ యువకుడు లావుడ్యా సురేష్(20) మృతిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి కేసును ఛేదిస్తామని అందుకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### పోలీస్ కంట్రోల్ రూం ఎస్సై.. డీఐజీకి అటాచ్

**వరంగల్:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ కంట్రోల్ రూంలో విధులు నిర్వర్తిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌ను వరంగల్ రేంజ్ డీఐజీకి అటాచ్ చేస్తూ సీపీ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఎస్సై కమిషనరేట్‌లో విధుల నిర్వహణపై ఆరోపణలు రావడంతో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

## వెండితెర




జనగామ

కృష్ణ కళామందిర్ :
జయ జానకి నాయక

దేవీ : ఫిదా

## వైద్య సమాచారం

**జనగామ:** ఏరియా ఆస్పత్రిలో నేడు డ్యూటీ డాక్టర్ బాలాజీ ఉదయం 9 నుంచి మ రు సటి రోజు ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారని ఏరియా ఆస్ప త్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్ తెలిపారు.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

**జనగామ అర్బన్:** గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని స్థానిక ఆరోగ్యమాత ఉడుముల ఆస్పత్రి డాక్టర్ ఇన్నమ్మ అన్నారు. ఆస్పత్రిలో గర్భిణులు పౌష్టికాహారం తీసుకునే అంశంపై శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. క్రమం తప్పకుండా టీకాలను తీసుకోవడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చన్నారు. చిన్న పిల్లలకు చుక్కల మందుతో పాటు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సిస్టర్ ప్రమీల, సుజాత, పద్మ, చినపాగ సంతోషం, వంగపెల్లి భాగ్య, కంతిపుష్ప, గడ్డం కవిత పాల్గొన్నారు.

## పోచన్నపేటలో పశువుల చోరీ

**బచ్చన్నపేట:** మండలంలోని పోచన్నపేటలో నలుగురు రైతుల కాడెడ్లను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగలు ఎత్తుకుపోయారు. శనివారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆరె శ్రీనివాస్ జత ఎడ్లు, నర్సింగ నర్సయ్య జత ఎడ్లు, గుర్రం రఘురెడ్డి జత ఎడ్లు, గుండని సిద్దులు జత ఎడ్లను దుండగులు ఎత్తుకుపోయారని బాధితులు తెలిపారు. రోజూ మాదిరిగానే వ్యవసాయ బావుల వద్ద కట్టేసి ఎడ్లకు మేత మేసి వచ్చి ఉదయం వెళ్లి చూసేసరికే ఎడ్లు కనిపించలేదని దీంతో చుట్టు పక్కల వెతికినా దొరకకపోవడంతో రైతులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయపడుతున్నారు. మొన్న కట్కూర్ శివారు వీఎస్ఆర్ నగర్‌లో, తమ్మడపల్లి, సాల్వాపూర్, చిన్నరామన్‌చర్ల, బచ్చన్నపేటలో వరుసగా జీవాలు, పశువుల దొంగతనాలు జరిగాయి.

## నేడు స్వర్ణామృతప్రాశ వితరణ

**జనగామ అర్బన్:** జిల్లా కేంద్రం శివారులోని బాణపురం శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీవారి అనుగ్రహంతో పిల్లలకు స్వర్ణామృతప్రాశ ప్రసాదం వితరణ చేయబడుతుందని శ్రీవారి కార్యనిర్వహక కమిటీ, వికాస తరంగిణి ప్రతినిధులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. శంషాబాద్‌కు చెందిన మచ్చింతల్ స్వామి వారి ఆశ్రమంలోని జిమ్స్ ఆస్పత్రి నుంచి పంపిణీ చేయబడుందని తెలిపారు. 4వ రోజు పిల్లల నుంచి 16 ఏళ్ల వయస్సు గల వారికి ఉదయం 9 గంటల నుంచి స్వర్ణమృత ప్రాశ వితరణ చేయబడుతుందన్నారు., స్వర్ణ మృతప్రాశతో రోగనిరోధక శక్తి పెంపొందడంతో పాటు జ్ఞాపక శక్తి వృద్ధి చెందుతుందని తెలిపారు.



## పాఠశాల పక్కనే చెత్తాచెదారం

**బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పక్కనే ఇందిరానగర్‌లోని మురుగు నీరు నిలుస్తూ చెత్తా చెదారం వచ్చి చేరుకుంటుంది. ఈ మురుగు గుంతలలో ఈగలు, దోమలు నిలువ ఉండి విద్యార్థులకు, కాలనీవాసులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

# మహిళలు జీవనోపాధి మార్గాలను ఎంచుకోవాలి

**బచ్చన్నపేట:** ప్రస్తుతం మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని అందులో భాగంగానే మహిళలు ఇంటి వద్ద ఖాళీగా కూర్చోకుండా స్వయం జీవనోపాధి మార్గాలను ఎంచుకోవాలని ఐకేపీ ఏపీఎం పిట్టల నరేందర్, సర్పంచ్ కంసాని మమత మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పోచన్నపేటలో మహిళా సంఘాల సభ్యులు తయారు చేసే ప్లేట్ల మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద రూ.1.15 లక్షల విలువైన మిషన్, వస్తు సామగ్రి కొనుగోలుకు రూ.35 వేల రుణాన్ని ఐకేపీ నుంచి అందించినట్లు తెలిపారు. మహిళలు తయారు చేసిన ప్లేట్లను మండలంలోనే అమ్ముకునే విధంగా అన్ని గ్రామాల వీఓ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అందరికీ తెలియజేస్తామని అన్నారు. వీటితో పాటు కొడవటూరులో సర్ఫ్ తయారు చేసే మిషన్లు కూడా ఇచ్చామని అలాగే చాక్లెట్లు, సబ్బులు, ఫినాయిల్ లాంటి వాటిని కూడా తయారు చేయుటకు సంస్థ నుంచి మహిళలను ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో డీపీఎంవీ వెరిఫికేషన్ కోఆర్డినేటర్ ఖాజా, ఎంపీటీసీ గూడ సుజాతసిద్దారెడ్డి, ఎంఎస్ కార్యదర్శి దంతూరి బాలమణి, ఎంబీకే తిరుమల, వీఓ అధ్యక్షురాలు మేకల రమాదేవి, సీఏలు లావణ్య, లలిత, ఉపేంద్ర, ప్రేమలత పాల్గొన్నారు.



ప్లేట్ల తయారీ యంత్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ మమత

# బాధిత కుటుంబానికి 'పొన్నాల' పరామర్శ

**జనగామ అర్బన్:** పట్టణంలోని 11వ వార్డు మాజీ కౌన్సిలర్ నమిలె ఎల్లయ్య శనివారం మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఢిల్లీ నుంచి ఫోన్ ద్వారా పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రంగరాజు ప్రవీణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎల్లయ్య పార్థివదేహానికి పూలమాల వేసిన పలువురు కాంగ్రెస్ నాయకులు తమ సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, జిల్లా కార్యదర్శి ధర్మపురి శ్రీనివాస్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ మహ్మద్ అన్వర్, అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, మైనార్టీ రాష్ట్ర నాయకులు మజార్ షరీఫ్, ఎన్ఎస్‌యూఐ మాజీ అధ్యక్షుడు వేణుమాధవ్ పాల్గొన్నారు.

# నాలుగో రోజుకు చేరిన తపాలా ఉద్యోగుల సమ్మె

**జనగామ అర్బన్:** కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ (ఏఐజీడీఎస్‌యూ) కేంద్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న తపాలా ఉద్యోగుల సమ్మె శనివారం నాటికి నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ కమలేష్ చంద్రకమిటీ సిఫార్సులను అమలు చేయడంతో పాటు జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలు చేయాలని డిమాండ్ చేశారు. సద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరన్న, నాయకుల వీరన్న, ఎర్ర ఇస్సాక్, మనోహర్, నర్సయ్య, రాములు, అప్సర్, సిద్ధయ్య, సత్యనారాయణ, సీతారాములు, నర్సింహులు పాల్గొన్నారు.




సమ్మెలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

## ప్రజా వేదిక వాయిదా...

**నర్మెట(తరిగొప్పుల):** నర్మెట ఎంపీడీఓ కార్యాలయంలో జరగాల్సిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ 10వ విడత మండల ప్రజా వేదిక జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ జయచంద్రారెడ్డి గైర్హాజరుతో వాయిదా వేస్తున్నట్లు ఏపీడీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి జనగామ జిల్లా కేంద్రంలో సమావేశం ఉన్నందున పీడీ హాజరు కాలేకపోయారన్నారు. ఈ ప్రజా వేదికను తిరిగి 21న నిర్వహించనున్నట్లు తెలిపారు.


## నేత్రాల సేకరణ

**జనగామ అర్బన్:** పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నాగబండి పుల్లయ్య (78) గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. ఆయన కుమారుడు వెంకన్న అనుమతితో లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ, ఆర్యవైశ్యసంఘం జనగామ, ఆవోపా జనగామ, వాసవి క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, కార్యదర్శి టీవీ, కోశాధికారి కృష్ణజీవన్‌బజాజ్, అడ్తి అసోసియేషన్ అధ్యక్షుడు మాశెట్టి వెంకన్న, ముక్కా ప్రకాష్, నేతి రాజయ్య, కాచం సురేష్ కుమార్, సత్తయ్య, హనుమంతారావు, రాధాకృష్ణ, భిక్షపతి, శ్రీనివాస్, కృష్ణమూర్తి, రవీందర్,హరీష్ కుమార్ పాల్గొన్నారు.

## 'లింగ నిర్ధారణ చేసిన వైద్యులపై చర్య తీసుకోవాలి'

**జనగామ:** మహిళకు లింగనిర్ధారణ చేసి..బలవంతంగా అబార్షన్ చేసేందుకు ప్రయత్నించిన వారితో పాటు వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఇర్రి అహల్య డిమాండ్ చేశారు. శనివారం ఆమె మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌కు చెందిన మహిళను బలవంతంగా అబర్షాన్‌కు ప్రయత్నించిన అత్త, మామ, భర్తలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. లింగనిర్ధారణ చేస్తున్న స్కానింగ్ సెంటర్లపై దాడులు నిర్వహించి సీజ్ చేయాలన్నారు. కొంతమంది ఆర్ఎంపీ డాక్టర్లు కమీషన్లకు కకుర్తి పడి ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పిల్లలను కనే ముందు భర్త, అత్త, మామ అనుమతి తీసుకోవాలా అని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతుండడంతో ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అబార్షన్ చేసే సమయంలో పిల్లల ఆస్పత్రిలో ఎలా ఉన్నారనే దానిపై విచారణ చేపట్టాలని, ఇందులో ఎవరెవరూ ఉన్నారని కూపీ లాగాలన్నారు.

## ఇంటర్వ్యూ



**వి.ఇంద్రాణి**

**అంశం : ఇంటర్ విద్య**

**డీఐఈఓ, జనగామ**



**జనగామ అర్బన్:**

**ప్రశ్న: జిల్లాలో ఎన్ని జూనియర్ కళాశాలలు ఉన్నాయి?**

**జవాబు:** జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 7, ప్రైవేట్ కళాశాలలు 38 ఉన్నాయి.

**ప్రశ్న: ప్రైవేట్ కళాశాలలకు ప్రభుత్వ గుర్తింపు ఉందా?**

**జవాబు:** జిల్లాలోని 38 ప్రైవేట్ కళాశాలలకు 22కి మాత్రమే ప్రభుత్వం గుర్తింపు ఉంది. మిగతా కళాశాలలకు సరైన వసతులు, ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో పెండింగ్‌లో ఉన్నాయి.

**ప్రశ్న: అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందా?**

**జవాబు:** ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఈనెల 10 వరకు అడ్మిషన్ ప్రక్రియ ముగిసింది. అన్నీ ఆన్‌లైన్ ద్వారా చేయడం జరిగింది.

**ప్రశ్న: ఇప్పటి వరకు ఎంత మంది అడ్మిషన్లు పొందారు?**

**జవాబు:** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఇప్పటి వరకు 4986 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. ఇందులో ప్రభుత్వ కళాశాలల్లో 1462 మంది, సోషన్ వెల్ఫేర్‌లో 335 మంది, మోడల్ కళాశాలల్లో 568 మందితో పాటు అన్ని ప్రైవేట్ కళాశాలల్లో 1835 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు.

**ప్రశ్న: ప్రభుత్వ కళాశాలల్లో ఫర్నిచర్ కొరత ఉందా?**

**జవాబు:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫర్నిచర్ కొరత లేదు. విద్యార్థులకు అన్నీ మౌళిక సదుపాయాలు కల్పించాం. ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు స్పోర్ట్స్ మెటీరియల్‌ను కూడా అందజేశాం.

**ప్రశ్న: కళాశాలల్లో సిబ్బంది కొరత ఉందా?**

**జవాబు:** లేదు. కొన్ని చోట్ల రెగ్యులర్ అధ్యాపకులు లేనిచోట కాంట్రాక్ట్, గెస్ట్ ఫ్యాకల్టీతో బోధన కొనసాగిస్తున్నాం. విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడానికి కృషి చేస్తున్నాం.

# లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

## మాదిరి ప్రశ్నలు

**1.** రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

**2.** ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

**3.** బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

**4.** 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

**5.** విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

**6.** కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

**7.** 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

**8.** 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

**9.** ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసీ 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బదౌనీ
4) ఖాఫీఖాన్

**10.** గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

**11.** అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

**12.** కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఙ్గదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతుబల
3) మానన కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

**13.** కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

**14.** 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

**15.** అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) తుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

**16.** భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

**17.** 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

**18.** రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

**19.** 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

**20.** కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

**21.** 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

**22.** 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

**23.** పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్

**24.** పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

**25.** జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

**26.** ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్య పాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు

**27.** భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

**28.** శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిత్రుడు 4) నాదముని

**29.** కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

**30.** 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

**31.** 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

**32.** 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

**33.** 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

**34.** 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోద్‌పూర్ 4) ఉదయ్‌పూర్

**35.** కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

**36.** గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్టా 2) ఇబన్ బతూతా
3) ఆల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

**37.** కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

**38.** పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

**39.** 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

**40.** 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

**41.** 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

**42.** కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

**43.** ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా

**44.** లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

**45.** సరైన జత ఏది?
1) బైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

**46.** సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

**47.** 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

**48.** 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

**49.** 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

**50.** అశ్వమేథ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమట్ 2) చరమ
3) దద్రీక 4) అధివస

**51.** డోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

**52.** వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

**53.** జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

**54.** భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇట్నీషియేస్ లయోలా
4) మార్టిన్ లూథర్

**55.** 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్థూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

**56.** పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్టుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

**57.** ఎన్‌సీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

**58.** అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

**59.** కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

**60.** ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం ఏది?
1) చిదంబర స్టేడియం
2) చినస్వామి స్టేడియం
3) వాంఖేడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 1 | 4) 1 | 5) 3 |
| 6) 4 | 7) 2 | 8) 1 | 9) 2 | 10) 2 |
| 11) 4 | 12) 4 | 13) 4 | 14) 1 | 15) 3 |
| 16) 2 | 17) 3 | 18) 1 | 19) 2 | 20) 4 |
| 21) 3 | 22) 1 | 23) 4 | 24) 2 | 25) 2 |
| 26) 3 | 27) 4 | 28) 4 | 29) 4 | 30) 3 |
| 31) 2 | 32) 3 | 33) 2 | 34) 1 | 35) 4 |
| 36) 3 | 37) 4 | 38) 2 | 39) 4 | 40) 2 |
| 41) 2 | 42) 1 | 43) 3 | 44) 4 | 45) 4 |
| 46) 2 | 47) 1 | 48) 3 | 49) 4 | 50) 3 |
| 51) 4 | 52) 1 | 53) 1 | 54) 2 | 55) 3 |
| 56) 4 | 57) 4 | 58) 2 | 59) 4 | 60) 4 |

# At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

## Model Questions

*Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?*

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
   a) 7 b) 19 c) 18
   d) 9 e) 22
2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
   a) 40 b) 50 c) 25
   d) 70 e) 80
3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
   a) 15810 b) 18728
   c) 16728 d) 14728
   e) 12728
4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
   a) 8 b) 3 c) 12
   d) 16 e) None of these
5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
   a) 548 b) 505 c) 620
   d) 590 e) 420

*Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.*

**Production of kid's garments by six major Companies (in tonnes)**

| Month/ Companies | A | B | C | D | E | F |
|---|---|---|---|---|---|---|
| Jan | 169 | 140 | 120 | 310 | 180 | 137 |
| Feb | 177 | 140 | 122 | 318 | 179 | 162 |
| Mar | 188 | 135 | 130 | 320 | 160 | 173 |
| April | 187 | 146 | 130 | 326 | 167 | 180 |
| May | 185 | 145 | 128 | 327 | 150 | 178 |


6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
   a) May b) March
   c) April d) January
   e) None of these
7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
   a) A b) E c) D
   d) F e) None of these
8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
   a) January, March
   b) March, April
   c) April, May
   d) January, February
   e) None of these



**IBPS RRB Special**
**Quantitative Aptitude**

9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
   a) One b) Three
   c) Two d) Four
   e) None
10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
    a) 8 % b) 10%
    c) 15% d) 18%
    e) None of these

*Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.*




11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
    a) 2005 b) 2006
    c) 2008 d) 2009
    e) 2010
12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
    a) 150% b) 250%
    c) 450% d) 350%
    e) None of these
13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
    a) 32% b) 37%
    c) 42% d) 46%
    e) 29%
14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
    a) 400 b) 1600
    c) 1800 d) 900
    e) None of these
15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
    a) 7 : 8 b) 8 : 5
    c) 5 : 8 d) 7 : 9
    e) None of these

*Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.*


There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
    a) 204 b) 180 c) 193
    d) 191 e) 229
17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
    a) 5 b) 8 c) 13
    d) 12 e) 18
18. What is the number of students who like exactly two drinks out of the given three options?
    a) 221 b) 223 c) 227
    d) 229 e) 231
19. What is the number of students who like at least one drink?
    a) 455 b) 465
    c) 475 d) 485
    e) 500
20. What is the number of students who like at least two drinks?
    a) 232 b) 234
    c) 236 d) 238
    e) 240
21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
    a) 8.30 a.m. b) 8.30 p.m.
    c) 10.20 a.m. d) 10.20 p.m.
    e) None of these




## Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
   3 + 340 = $?^3$
   343 = $?^3$
   ? = 7 ***Ans: a***
2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
   156 + ? + 26 = 252
   ? = 70 ***Ans: d***
3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
   324 × 6 + 1849 × 7.5 = ?
   ? = 15811 ≅ 15810 ***Ans: a***
4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
   $\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
   ∴ ? = 8–5 ⇒ 3 ***Ans: b***
5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
   8 × 86 = ? + 181
   688 = 181 + ?
   ? = 507 ≅ 505 ***Ans: b***
6. In April:
   $= \frac{167}{187+146+130+326+167+180} \times 100$
   $= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***
7. For Only 'D' continuous increment available. ***Ans: c***
8. In January & February, kid's garments production is equal. ***Ans: d***
9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173 = 1106
   25% ⇒ ¼ × 1106 = 277
   Only company 'D' has more than 277 ***Ans: a***
10. Required % $= \frac{180-160}{180} \times 100\%$
    = 11.11% ***Ans: e***
11. In 2005,
    Difference = 250 – 200 = 50
    In 2006,
    Difference = 250 – 150 = 100
    In 2007,
    Difference = 400 – 100 = 300
    In 2008,
    Difference = 350 – 200 = 150
    In 2009,
    Difference = 400 – 300 = 100
    In 2010,
    Difference = 500 – 250 = 250 ***Ans: c***
12. Req.% $= \frac{350-100}{100} \times 100 = 250\%$ ***Ans: b***
13. Req.% $= \frac{250+300}{150+300+250+200+450+350} \times 100$
    ≅ 32% ***Ans: a***
14. Required average
    $= \frac{200+250+100+350+400+500}{6}$
    $= \frac{1800}{6} = 300$ ***Ans: e***
15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
    7 : 8 ***Ans: a***
16. Number of students who do not like any drink = 7% ⇒ 35
    Total students ⇒ 100%
    $\Rightarrow 35 \times \frac{100}{7} = 500$





No. of students who only like milk = 191 ***Ans: d***

17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***
18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***
19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***
20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 ***Ans: c***
21. 


    Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
    ∴ Remaining distance = 30 km
    time $= \frac{30}{40+50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
    = 20 min
    ∴ They meet at 10:20 a.m. ***Ans: c***

## దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


## నాన్నా చెప్పవా?

# సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

## కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



## జూ



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



## కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| E | T | I | C | H | D | A | B |
| A | L | S | A | T | O | R | I |
| B | E | E | T | I | G | E | R |
| H | S | A | P | T | L | M | A |
| D | O | L | I | H | O | C | B |
| U | F | R | G | U | A | R | B |
| C | L | O | S | M | S | N | I |
| K | U | E | N | E | P | I | T |




## మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది






## గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

## అంకెలు కలపండి.. రంగులు వేయండి



# 'ఎంఆర్' టీకాతో పిల్లలకు రక్షణ





స్టేషన్‌ఘన్‌పూర్: సేయింట్‌మేరీస్ స్కూల్‌లో వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ, గుండాల: మాట్లాడుతున్న డాక్టర్ శంకర్‌నాయక్

### డీఎంహెచ్‌ఓ అన్నప్రసన్నకుమారి

**స్టేషన్‌ఘన్‌పూర్:** మీజిల్స్, రుబెల్లా టీకాలతో పిల్లలకు రక్షణ ఉంటుందని డీఎంహెచ్‌ఓ అన్నప్రసన్నకుమారి అన్నారు. ఎంఆర్ వ్యాక్సినేషన్‌లో భాగంగా డివిజన్ కేంద్రంలో చేపడుతున్న టీకాల పంపిణీని డీఎంహెచ్‌ఓ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీజిల్స్ రుబెల్లా టీకాను 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వయసున్న పిల్లలకు వేస్తారన్నారు. ఏఎన్‌ఎంలు వ్యాక్సినేషన్‌పై పిల్లలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో టీకాలు వేస్తారని, వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ కరుణాకర్, సేయింట్ మేరీస్ స్కూల్ ప్రిన్సిపాల్ షైనీజోసెఫ్, సిబ్బంది కె.హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**'ఎంఆర్' టీకాలపై అపోహలు వద్దు**

**గుండాల:** తట్టు, అతి విరేచనాలను అరికట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన మీజిల్స్ రుబెల్లా టీకాలపై ఎలాంటి అపోహలు చెందొద్దని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంఆర్ టీకాలపై పలు అనుమానాలు కలుగుతున్నాయని, వాటితో ప్రయోజనాలే తప్ప జరిగే నష్టమేమీలేదన్నారు. జిల్లాలో 14,404 మందికి టీకాలు ఇప్పించాల లక్ష్యం నిర్ణయించగా, ఇప్పటికీ 13 వేల పై చిలుకు వారికి రుబెల్లా టీకాలు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ఆయన టీకాల ఇన్‌చార్జి భాస్కర్, ఫార్మసిస్టు సత్యనారాయణరెడ్డి, సీహెచ్‌ఓ శ్రీనివాస్‌చక్రవర్తి తదితరులున్నారు.

**మీజిల్స్, రుబెల్లా టీకాలను నిర్లక్ష్యం చేయొద్దు**

**జనగామ అర్బన్:** రోగ నిరోధక శక్తిని పెంచే మీజిల్స్, రుబెల్లా టీకాలను పిల్లలకు ఇప్పించడంలో నిర్లక్ష్యం చేయొద్దని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్‌ఓ) రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ ప్రగత్ అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఎంఆర్ వ్యాక్సి నేషన్ కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రగత్ మాట్లాడుతూ మీజిల్స్, రుబెల్లా టీకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ మహ్మద్ మెరాజ్‌ఉర్‌రహ్మాన్, పాఠశాలల సెక్రటరీ కరెస్పాండెంట్ చిర్ర ఉపేందర్‌రెడ్డి, గజ్జెల సంజీవరెడ్డి, వై అవినాష్, వైద్య సిబ్బంది మేరి సునంద, భాగ్యలక్ష్మి, ఆశావర్కర్లు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవ మనుగడ



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ జయచంద్రారెడ్డి



సమావేశానికి హాజరైన ఫీల్డ్ అసిస్టెంట్లు

### డీఆర్‌డీఓ మేకల జయచంద్రారెడ్డి

**బచ్చన్నపేట:** మొక్కలతోనే మానవ మనుగడ ఉంటుందని, నాటిన మొక్కలను జాగ్రత్తగా కాపాడాలని డీఆర్‌డీఓ మేకల జయచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శనివారం టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 40 వేల మొక్కలను నాటాలని టార్గెట్ ఇచ్చామన్నారు. ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ, వెటర్నరీ, వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో వాటిని నాటించాలన్నారు. ఎక్కువ మొక్కలను నాటి వాటిని సంరక్షించిన గ్రామాలకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రూ. 5 లక్షల నగదు అభివృద్ధి పనుల కోసం అందజేస్తానని ప్రకటించారన్నారు. హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధిహామీ టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ సంపత్‌రావు, ఎంపీడీఓ పనస అనిత, ఏపీఓ కిషోర్‌బాబు, టెక్నికల్ అసిస్టెంట్లు సత్యపారాయణ, చేరాలు, స్వామి, కొమురయ్య, అన్ని గ్రామాల ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# 'విమోచనాన్ని' అధికారికంగా నిర్వహించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీఎల్‌ఎన్. రెడ్డి

**జనగామ:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీఎల్‌ఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బేటీ బచావో బేటీ పడావో చైర్మన్ విజయలక్ష్మీతో కలిసి ఆయన మాట్లాడుతూ దేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వస్తే నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతున్న తెలంగాణకు మాత్రం సెప్టెంబర్ 17, 1948లో స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో స్వేచ్ఛా వాయులవులను పీల్చుకోగలుగుతున్నామన్నారు. స్వరాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పిలుపునిచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం ఆ విషయంలో మౌనంగా ఉండటం దారుణమన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వ హించకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ శ్రీదేవసేనకు వినతిప్రతం అందజేశారు. కార్యక్రమంలో విమోచన కమిటీ జిల్లా చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి, కన్వీనర్ మహేందర్, ఊడ్గుల రమేష్, ముత్యాలు, జిల్లా కార్యదర్శి దుబ్బ రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు యుగేంధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు వెంకటేశ్వర్లు, మహిళ మోర్చా అధ్యక్షురాలు రజని, నాయకులు అఫ్జల్, అరవింద్, వెంకట్‌రెడ్డి, ఆగయ్య, ఇనుగాల కరుణ, యాసారపు ప్రవీణ్, హరీష్, క్రాంతి పాల్గొన్నారు.

# 19.8 ఫీట్లకు చేరిన పాకాల నీటిమట్టం





పాకాల సరస్సు,19.8 ఫీట్లకు నీటిమట్టం చేరినట్లు చూపిస్తున్న సూచిక

**ఖానాపురం(వరంగల్ రూరల్ జిల్లా):** మండలంలోని పాకాల సరస్సు నీటిమట్టం శనివారం 19.8 ఫీట్లకు చేరింది. దీని పూర్తిస్థాయి నీటిమట్టం 30.03 అడుగులు కాగా, ఆయకట్టు కింద 28,500 ఎకరాల వరి సాగవుతోంది. వర్షంతో ఆదివారం వరకు 20 ఫీట్లకు పైగా నీటిమట్టం చేరే అవకాశాలు ఉన్నట్లు ఐబీ వర్క్‌ఇన్‌స్పెక్టర్ మనోహరస్వామి తెలిపారు. మరో 10.3 ఫీట్ల నీరు చేరితే మత్తడి పోస్తుందన్నారు.



# ఉన్నత విద్య ప్రమాణాలు పెంపొందించేలా కృషి

- కాకతీయ యూనివర్సిటీ వీసీ సాయన్న




మాట్లాడుతున్న కేయూ వీసీ సాయన్న

**కేయూ క్యాంపస్:** కాకతీయ యూనివర్సిటీలో ఉన్నత విద్య ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కేయూ రిటైర్డ్ టీచర్ల సంఘం ఆధ్వర్యంలో 'తెలంగాణలో ఉన్నత విద్య' అంశంపై క్యాంపస్‌లోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల సెమినార్ హాల్‌లో సింపోజియం నిర్వహించారు. ఈ సింపోజియంలో ముఖ్యఅతిథిగా సాయన్న పాల్గొని మాట్లాడారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోని తెలుగు మీడియంలో విద్యను అభ్యసించి ఈ స్థాయికి రాగలిగానన్నారు. పాఠశాల విద్యలోనే నాణ్యత తగ్గిపోవడంతో కూడా ఉన్నత విద్యపైన కూడా ఆ ప్రభావం పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. న్యాక్ రీ అక్రిడిటేషన్ కోసం కేయూకు న్యాక్ బృందం ఈనెల 28, 29, 30 తేదీల్లో రానుందని రిటైర్డ్ ప్రొఫెసర్లు కూడా న్యాక్ పీర్‌టీంతో ఇంటరాక్షన్ కార్యక్రమానికి రావాలని ఆయన కోరారు. కేయూ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శంకరయ్య మాట్లాడుతూ ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలు పడిపోతున్నాయని, యూనివర్సిటీలో ఒకప్పుడు ఉన్నత విద్యా ప్రమాణాలు ఉండేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. అందుకు విద్యార్థులు, అధ్యాపకులు, అధారిటీస్ కూడా బాధ్యత వహించాల్సిందేనన్నారు. కళాశాలల సంఖ్య చదివే విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ నాణ్యత ప్రమాణాలు మాత్రం లేవన్నారు. కేయూ మాజీ వీసీ ప్రొఫెసర్ ఎన్.లింగమూర్తి, శాతవాహన యూనివర్సిటీ మాజీ వీసీ ఎండీ ఇక్బాల్‌అలీ, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్‌ఎంరెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ కె.వెంకటనారాయణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నత విద్య నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఉన్నత విద్యలో నాణ్యత పెంపొందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి ఉన్న త విద్యామండలి కూడా చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా యూనివర్సిటీలో ఖాళీ అధ్యాపక పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సమావేశంలో కే యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.పురుషోత్తమ్, కేయూ రిటైర్డ్ టీచర్ల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ టి.భాస్కర్‌రావు, జనరల్ సెక్రటరీ పి.ఇంధ్రసేనారెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ పి.రఘునాథరావు, కోశాధికారి ప్రొఫెసర్ కె.రమణ య్య, రిటైర్డ్ ప్రొఫెసర్లు కిష్టయ్య, జి.రామేశ్వర ం, సత్యనారాయణ, జి.బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. తొలుత రిటైర్డ్ టీచర్ల సంఘం సర్వసభ్య సమావేశం కూడా నిర్వహించారు.

హలో సాక్షి..
పాలకుర్తి : 9989758015,
పాలకుర్తి టౌన్ : 9441334217
తొర్రూరు : 9000297257,
తొర్రూరు రూరల్: 8897137372
గుండాల : 9010009975
కొడకండ్ల : 9010923053,
దేవరుప్పుల : 9705346397
పెద్ద వంగర : 9550878115





## గుంతను పూడ్చాలి



**పాలకుర్తి:** మండలంలోని మల్లంపల్లి గ్రామం నుంచి పాలకుర్తి వెళ్లే రోడ్డులో బస్ స్టేజీ వద్ద తీసిన మిషన్ భగీరథ గుంత ప్రమాదకరంగా మారింది. లోతైన గుంతను పూడ్చక పోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు గుంతను పూడ్చి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

### వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9989758015

# గో సంరక్షకుడు

SUNDAY Special

- ఆవు దూడల సంరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్న ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు
- పోలీస్‌స్టేషన్ ఆవరణలో గోకుల వనం

**పాలకుర్తి:** గో సంరక్షణతో సమాజానికి ఎంతో మేలు జరుగుతుందనే విషయాన్ని గ్రహించిన వారు గోవులను పెంచుతున్నారు. వ్యవసాయ రంగంలో ఉపయోగం కోసం రైతులు గోవులను పెంచుకుంటున్నారు. మరి కొందరు పాల ఉత్పత్తితో ఉపాధి కోసం గోవుల పోషణ చేస్తున్నారు. అయితే ఒక ఎస్సైగా ఉంటూనే ఆవు, దూడలను తన కుటుంబ సభ్యులుగా పెంచుతూ, వాటి లాలిపాలన చూసుకుంటున్నాడు. ఒక వైపు ఎస్సైగా విధుల్లో బిజీగా ఉన్నా మరో వైపు పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే ఆవు దూడల సంరక్షణ చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు. పాలకుర్తి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు జంతువులు, మొక్కలు, పరిసరాలను అందంగా తీర్చి దిద్దడం వంటి వ్యాపకాలను అలవర్చుకున్నాడు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆవుకు ప్రత్యేక షెడ్డు వేయించాడు. ఎండు గడ్డిని తీసుకొచ్చి వాము పెట్టించాడు, పచ్చి గడ్డిని వేసి పెంచి ఆవు దూడలకు ఆహారంగా అందిస్తున్నాడు.



ఆవు దూడలను లాలిస్తున్న ఎస్సై,



పోలీస్‌స్టేషన్ ఆవరణలో పెంచిన పచ్చి గడ్డిని తినిపిస్తున్న దృశ్యం

ప్రతి రోజూ ఆవు దూడలకు తాగు నీరు. గడ్డిని, దాణను దగ్గరుండి స్వయంగా అందిస్తాడు. వాటి ఆలనా పాలనతో కొంత సమయం గడుపుతాడు. ఆవు పాలను మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నర్సింహ స్వామికి అభిషేకంగా అందించి తన భక్తిని చాటుకుంటున్నాడు.

### పిలిస్తే దగ్గరకు వస్తాయి



సమాజానికి ఎంతో మేలు జంతువుల్లో ఆవులు ప్రధమ స్థానంలో ఉంటాయి. పిలిస్తే ఎంతో ప్రేమతో దగ్గరకు వచ్చే మూగ జీవులంటే నాకు ప్రాణం. రైతులతో పాటు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు ఇంటి ఆవరణలో ఆవును పెంచుకుంటే పాలతో పాటు ఇంటిల్లి పాదికి మంచి వాతావరణం అందిస్తుంది. ఆవు ఉఛ్వాస నిచ్వాసలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. విధి నిర్వహణలో మానసికంగా ఎంత ఒతిడి ఉన్నా ఆవు దూడలను చూసి వాటి పోషణలో కొంత సమయం కేటాయిస్తే అన్నీ మరచి పోతాను.

**- నీలోజు వెంకటేశ్వర్లు, ఎస్సై పాలకుర్తి**

## న్యూస్ బాక్స్

### 'టీకా'తో రోగ నిరోధక శక్తి పెంపు





కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి, లయన్స్ ప్రతినిధులు

**పాలకుర్తి టౌన్:** పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ ఉపయోగపడుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో సుధా హైస్కూలులో వాసవీ క్లబ్, పాలకుర్తి లయన్స్‌క్లబ్ సహకారంతో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగ నిరోధక శక్తిని పెంచే వాక్సినేషన్‌ను ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నంగునూరి రవీందర్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు చీదరి జగదీష్, చారగొండ్ల ప్రసాద్, నాగమల్ల వెంకటేశ్వర్లు, సుధా హైస్కూలు ప్రిన్సిపాల్ రాపాక విజయ్‌కుమార్, రాపోలు వేణు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### 'కస్తూర్బా'లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**పాలకుర్తి టౌన్:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశాలకు మరో అవకాశం కల్పించనున్నట్లు విద్యాలయం ప్రత్యేకాధికారి నవీన తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 6వ తరగతిలో 12, ఏడో తరగతిలో 09, ఎనిమిదో తరగతిలో 08 మంది విద్యార్థులకు ప్రవేశానికి అవకాశం ఉందని నవీన తెలిపారు. ఇతర సమాచారం కోసం 76809 46726నంబర్‌ను సంప్రదించాలన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో

# ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



ఎస్సై పురేంధర్‌భట్, సీనియర్ ఫొటోగ్రాఫర్ శ్రీనివాస్‌శర్మను సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్లు

**గుండాల:** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని గుండాలలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండల ఫొటోగ్రఫిక్ యూనియన్ ఆధ్వర్యంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ కొల్లావజ్జుల శ్రీనివాస్‌శర్మ, ఇటీవల ఉత్తమ ఎస్సై అవార్డు పొందిన టి.పురేంధర్‌భట్‌లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో మండల ఫొటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు ఎలగందుల స్వామి, ఫొటోగ్రాఫర్లు కొడపర్తి భాస్కర్, సమ్మడి పాషా, ఎస్.కె.ఇర్ఫాన్, నర్సింహా, స్వామి, మోత్కూరు మండల శాఖ అధ్యక్షుడు గుండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరులో..**



ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న తొర్రూరు ఫొటో గ్రాఫర్లు

**తొర్రూరు:** ప్రపంచ ఫొటో గ్రాఫర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తొర్రూరు ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రక్తదాన శిబిరం, ఇతర సేవ కార్యక్రమాలను గుర్తించిన జిల్లా ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ హన్మకొండలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ చేతుల మీదిగా శనివారం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా తొర్రూరు ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ తాము చేస్తున్న ప్రజా సేవ కార్యక్రమాలకు అవార్డు రావడాన్ని స్ఫూర్తిగా తీసుకొని, భవిష్యత్‌లో మరింత రెట్టింపు ఉత్సాహంతో ప్రజా సేవ కార్యక్రమాలు చేపడుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కల్లూరి నాగేంద్రాచారి, మాచర్ల వెంకన్న, హరిమోహనాచారి, శ్రీనివాస్, సతీష్, సుమన్, దయాకర్, సుధాకర్ పాల్గొన్నారు.

### దుక్కిటెద్దు మృతి

**పాలకుర్తి:** మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన ఉరుమడ్ల రాజన్న అనే రైతుకు చెందిన దుక్కిటెద్దుపై పిడుగు పడి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వ్యవసాయ బావి వద్ద ఉన్న ఎద్దుపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందిందని బాధిత రైతు ఉరుమడ్ల రాజన్న తెలిపాడు. ఎద్దు విలువ సుమారు రూ. 50 వేలు ఉంటుందని తెలిపాడు.

## లోకల్ వాయిస్

### సూర్యాపేట నుంచి పాలకుర్తికి బస్సులు పునరుద్ధరించాలి



**పాలకుర్తి టౌన్:** సూర్యాపేట నుంచి పాలకుర్తికి గతంలో బస్సులు నడిచేవి. గత కొన్ని సంవత్సరాలుగా బస్సులు నిలిపి వేశారు. మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహాస్వామి ఆలయానికి సూర్యాపేట, నల్గొండ తదితర ప్రాంతాల నుంచి ఎంతో మంది భక్తులు వస్తుంటారు. బస్సులను పునరుద్ధరించడం వల్ల ఆలయానికి మరింత భక్తులు సంఖ్య పెరుగుతుంది.

**- సింగా మహేందర్‌రాజు, పాలకుర్తి**



మన పాలకుర్తి
సాక్షి
జనగామ
ఆదివారం | ఆగస్టు | 20 | 2017

## 'కమలేష్‌చంద్ర' కమిటీ సిఫారసును అమలు చేయాలి



దీక్ష చేపట్టిన తపాల సిబ్బంది

**దేవరుప్పుల:** ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్న జీడీఎస్‌లకు ప్రయోజనాలు చేకూర్చే కమలేశ్‌చంద్ర కమిటీ సిఫారసును వెంటనే అమలు చేయాలని గ్రామీణడాక్ సేవక్(జీడీఎస్) మండల ప్రతినిధి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పోస్టాఫీస్ వద్ద దేశవ్యాప్తంగా కొనసాగుతున్న అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మెలో భాగంగా జీడీఎస్ సిబ్బంది శనివారం రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడీఎస్‌లకు ఎనిమిది గంటల పని కల్పించి సివిల్ సర్వేంట్ హోదా కల్పించాలన్నారు. సునిల్, భాపూజీ, శ్రీనివాస్, మోహన్, యాదయ్య, సోమయ్య, నాగయ్య, అంజయ్య, శివకుమార్, ఖలీల్, రవీందర్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా భాస్కర్‌రెడ్డి

**గుండాల:** గుండాల మండలం మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన ఎలిపెద్ది భాస్కర్‌రెడ్డి ఎన్నికైనట్లు శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బబ్బూరి సుధాకర్ నియామకంపత్రం ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో వస్తాకొండూర్ సర్పంచ్ పిట్టల సోమయ్య, నాయకులు బండారి వెంకటేష్, పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.

## ఇంటర్వ్యూ

## అంశం : పతిలో సస్య రక్షణ

**పిడమర్తి మురళి,**
**వ్యవసాయాధికారి, గుండాల**



**గుండాల:** పత్తిలో గులాబి రంగు పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి పిడమర్తి మురళీ రైతులకు సూచించారు. పత్తి పంటను ఆశిస్తున్న గులాబి రంగు పురుగు గురించి ఏఓ రైతులకు వివరించారు.

**ప్రశ్న:** పత్తి పంటకు ప్రస్తుతం ఏ పురుగు ఆశిస్తుంది ?

**జవాబు:** ప్రస్తుతం సాగు చేస్తున్న పత్తి పంటకు గులాబి రంగు పురుగు ఆశిస్తుంది. దీనిని నివారించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.

**ప్రశ్న:** పత్తిలో గులాబి ప్రభావం ఎప్పటి నుంచి ఉంది ?

**జవాబు:** పత్తిలో రెండేళ్ల నుంచి గులాబి రంగు పురుగు ఆశిస్తుంది.

**ప్రశ్న:** గులాబి రంగు పురుగు ఆశించడానికిగల కారణాలు ?

**జవాబు:** ఎక్కువ కాలం ఒకే రకమైన పంటలను సాగు చేయడం, నాన్ బీటీ రకాలను బీటీ చుట్టూ విత్తకపోవడం, పంట తరువాత పత్తి మోడులను చాలా కాలం వరకు తొలగించక పోవడం వంటి కారణాలతో ఈ గులాబి పురుగు ఆశించడానికి అవకాశం ఉంది.

**ప్రశ్న:** నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి ?

**జవాబు:** ఎకరానికి 8 నుంచి 10 వరకు లింగాకర్షక బుట్టలు అమర్చి రోజూ గమనించాలి. దీని వలన మగ రెక్కల పురుగులు నీటిలో పడినప్పుడు వాటిని తీసి నాశనం చేయాలి. పూత మొగ్గ దశలో ఉన్నప్పుడు వేప నూనె 5మి.లీ. నీటిని కలిపి పిచికారి చేసుకోవాలి. ఆ తరువాత అయోడిక్ తార్బ్ అనే మందును 1.5 గ్రాముల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. పంట చివరి దశలో లేదా మధ్య దశలో సైఫర్ మెత్రిన్ ఒక మి.లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

## ప్రాణాలు అరచేతిలో..

**తొర్రూరు రూరల్:** మండలంలోని పలు గ్రామాల నుంచి తొర్రూరు పట్టణానికి విద్య నిమిత్తం వచ్చే విద్యార్థులు ప్రమాదకర ప్రయాణాలు చేస్తున్నారు. బస్సులో సీట్లు లేక టాప్‌లపై కూర్చుంటున్నారు. ప్రవేశ ద్వారంలో వేలాడుతూ ప్రయాణిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి ట్రిప్పుల సంఖ్య పెంచాలని విద్యార్థులు కోరుతున్నారు.



# కష్టపడి చదివితే భవిష్యత్

**తొర్రూరు:** ప్రతి విద్యార్థినీ ఎంతో అమూల్యమైన సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తొర్రూరు ఆర్డీఓ కృష్ణవేణి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వం నుంచి వచ్చిన దుప్పట్లు, బాక్స్‌లు, ప్లేట్స్, గిన్నెలు వంటి వస్తువులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించి ఉన్నత స్థాయికి ఎదిగేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న అనేక సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ ముందుకువెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నె సోమయ్య, స్కూల్ స్పెషల్ ఆఫీసర్ శైలాజ, ఎస్ఎంసీ వైస్ చైర్మెన్ మంగళపెల్లి యాకయ్య, ఉపాధ్యాయులు, విద్యారినులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ కృష్ణవేణి

### పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా ఉండాలి

పోటీ పరీక్షలకు ఉపయోగపడేవిధంగా కోచింగ్ సెంటర్లు ఉండాలని తొర్రూరు ఆర్డీఓ కృష్ణవేణి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సాధన కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులందరు ప్రతి పోటీ పరీక్షలో రాణించే విధంగా అన్ని అంశాలపైన కోచింగ్ ఇవ్వాలని సూచించారు. ఇలాంటి కోచింగ్ సెంటర్లను కూడా విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ, భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకుడు పరంకుశం యశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామి వారికి వెండి ఆభరణాలు సమర్పణ

**పాలకుర్తి టౌన్:** శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో స్వామి వారికి చివరి శ్రావణ శనివారం పురస్కరించుకుని ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు వెండి ఆభరణాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారికి వెండి కిరీటాన్ని నీలోజు విజయ వెంకటేశ్వర్లు, వెండి కలశాన్ని రమా కిషోర్, వెండి ప్లేటును నీలోజు హరిత సునిల్, మంగళహారతులను వినుగొండ శ్రావణి ప్రవీన్‌లు స్వామి వారికి సమర్పించారు. వెండి ఆభరణాలు విలువు సుమారు రూ. 60 వేలు ఉంటుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నర్సింహస్వామి వారికి ఎంతో విశిష్టత ఉందని అన్నారు.



వెండి ఆభరణాలు సమర్పిస్తున్న ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు

## పూర్ణాహుతితో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

**పాలకుర్తి టౌన్:** శ్రీ సోమేవ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శనివారం లక్ష బిల్వార్చన, కుంకుమార్చన, పూర్ణాహుతి నిర్వహించారు. శ్రావణ మాస చివరి శనివారం ఆలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కార్యక్రమంలో ఆలయ ఈఓ దేవులపల్లి సదానందం, ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు దంపతులు, అర్చకులు దేవగిరి రామన్న, లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, మత్తగజం నాగరాజు, అనిల్ శర్మ, ఆలయ సిబ్బంది రాములు, శ్రీనివాస్, అశోక్, నవీన్, భక్తులు పాల్గొన్నారు.

## వెండితెర



తొర్రూరు
సినిమాలు
వెంకటేశ్వర: లై – 8978044593
రామకృష్ణ: ఫిదా – 9440480076
అశ్విని: జయ జానకీ నాయక– 9848005216
పాలకుర్తి:తిరుమల పిక్చర్ ప్యాలెస్– జయ జానకీ నాయక – 9676062114

## సమరశంఖారావ సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

**తొర్రూరు:** నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న శంషాబాద్‌లో చేపట్టిన సమరశంఖరావ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకుడు చింతల సురేష్ పిలుపునిచ్చారు. శనివారం డివిజన్ కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సురేష్ మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేవరకు ఉద్యమం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇలాంటి తప్పుడు విధానాలను ప్రభుత్వ తీసుకవచ్చి అమలు చేయాడం ద్వారా అన్నిశాఖలకు చెందిన ఉద్యోగులంత తీవ్ర ఇబ్బందులకు గురైవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సోమారపు ఐలయ్య, రమేష్, అంజనేయులు, శేఖర్, బాబు, ప్రభాకర్, అరుణ, మధు, శంకర్, జనార్ధన్, చిరంజీవి, అమర్ పాల్గొన్నారు.

## వధూవరులకు 'జంగా' ఆశీర్వాదం

**దేవరుప్పుల:** పట్టణ ప్రాంతాలకు తీసిపోకుండా పల్లెప్రాంతాల్లోనూ అన్ని సామాజిక వర్గాలు వైభవంగా పెళ్లిసంబరాలు నిర్వహిస్తున్నారని డీసీసీబీ చైర్మన్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తిరుమలగార్డెన్‌లో తుడిమిల రామాచారీ, వైష్ణవీ వివాహ వేడుకల్లో ఆయన పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. నాయకులు ఉప్పలయ్య, రవీందర్, శ్రీరాములు, వేణు, కృష్ణమూర్తి, యాకస్వామి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

### వధూవరులను ఆశీర్వదించిన గాంధీనాయక్

మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో తుడిమిల రామాచారీ, వైష్టవి వివాహా వేడుకల్లో ఎస్టీ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ దారావత్ మోహన్‌గాంధీనాయక్ పాల్గొని ఆశీర్వదించారు. ఈయన వెంట మార్కెట్ వైస్ చైర్మన్ తీగల దయాకర్, టీఆర్ఎస్ మండల నాయకులు నీలారపు వెంకన్న, బొందుగుల సోమయ్య, కారుపోతుల యాదగిరి తదితరులు ఉన్నారు.



# అందరికీ ఆదర్శనీయుడు..

- పటేల్‌గూడెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆనంద్‌ప్రసాద్
- తన ఇద్దరి పిల్లలకు అదే పాఠశాలలో విద్యాబోధన

**లింగాలఘణపురం:**

ఉపాధ్యాయుడు అంటేనే సమాజంలో అందరికీ ఆదర్శంగా ఉండే వ్యక్తి. ఆ వ్యక్తి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ తోటి ఉపాధ్యాయులందరికీ ఆదర్శంగా నిలిచే ప్రధానోపాధ్యాయుడు మండలంలోని పటేల్‌గూడెం పాఠశాలలో పని చేస్తున్న కె.ఆనంద్‌ప్రసాద్. మండలంలోని నేలపోగులకు చెందిన ఆనంద్‌ప్రసాద్ పటేల్‌గూడెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. తాను పని చేసే పాఠశాలలోనే తన ఇద్దరు పిల్లలను చదివిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. ప్రభుత్వ పాఠశాలలంటేనే తక్కువగా అంచనా వేస్తూ నేడు అందరు ప్రైవేట్ పాఠశాలల వైపు పరుగులు తీస్తున్న తరుణంలో ఆ ప్రధానోపాధ్యాయుడు తన ఇద్దరి పిల్లలను అందులోనే చదివిస్తున్నాడు. కూతురు జ్వాల నాలుగో తరగతి చదువుతుండగా, కుమారుడు సత్యవిప్లవ్ మూడేళ్ల వయసులో అదే బడికి వెళ్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఐదేళ్లు లేకపోవడంతో బడిలో పేరు నమోదు చేయలేకపోయిన తోటి విద్యార్థులతో కలిసి చదువుకుంటున్నాడు. ఇలా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు అందరూ ప్రధానోపాధ్యాయుడు ఆనంద్‌ప్రసాద్ మాదిరిగా తమ పిల్లలను ఆయా ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తే బడులు విద్యార్థులతో నిండిపోయేవి. ఇప్పటికైనా ఆనంద్‌ప్రసాద్‌ను ఉపాధ్యాయులు అందరు ఆదర్శంగా తీసుకోవాలి.



తన ఇద్దరు పిల్లలతో ఆనంద్‌ప్రసాద్

SUNDAY Special

## మాతృభాషలో బోధన



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో బోధన మాతృభాషలోనే జరుగుతుంది. అదే అభిమానంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్నాను. విద్యార్థికి మాతృభాషపై పట్టు ఉండాలి. అంతేకాకుండా మంచి క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారు. దీంతో బోధన బాగుంటుందనే నమ్మకం.

**- ఆనంద్‌ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు, పటేల్‌గూడెం**

## రోడ్డుకు మరమ్మతు చేయాలి



**చిల్పూరు:** డివిజన్ కేంద్రమైన ఘన్‌పూర్‌లో గాంధీ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై గుంతలు ప్రమాదకరంగా ఉండగా వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా స్పందించి రహదారిపై గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

### వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా నంబర్ : 97053 46402**

# అమ్మాయిలకు ఆత్మ రక్షణ అవసరం

**స్టేషన్‌ఘన్‌పూర్:** ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలకు ఆత్మరక్షణ కోసం కరాటే తదితర మార్షల్ ఆర్ట్స్‌లలో శిక్షణ పొందడం ఎంతైనా అవసరమని స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ రావుల నరేందర్ అన్నారు. సీపీ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు ఘన్‌పూర్ సీఐ రావుల నరేందర్ ఆధ్వర్యంలో మండలంలోని శివునిపల్లి శివారులో ఉన్న కేఆర్ గార్డెన్స్‌లో కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థినులకు స్వశక్తి షీటీమ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సెల్ఫ్ డిఫెన్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు 12 రకాల విద్యలలో మెళకువలకు నేర్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ తీసుకుంటే ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో స్వశక్తి షీటీమ్ ప్రతినిధులు సుజాత, రమ, జ్యోతి, ఉమ, కల్పన, నమిలిగొండ సర్పంచ్ అక్కిరెడ్డి ఆగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్న స్వశక్తి షీ టీమ్ బాధ్యులు

## లోకల్ వాయిస్

### ట్యాంకులను శుభ్రపరచండి



**లింగాలఘణపురం:** వర్షాకాల సీజన్‌లో నీటి కాలుష్యం జరుగకుండా ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను శుభ్రం చేయాలి. మిషన్‌భగీరథలో గోదావరి నీళ్ల రావడంతో మురుకులుగా వస్తున్నాయి. శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వేస్తే ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. అధికారులు స్పందించి ట్యాంక్‌లను శుభ్రం చేయాలి.

**- లింగాల వెంకటేశ్, లింగాలఘణపురం**

### పైపులైన్ లీకేజీతో ఇబ్బందులు



**జఫర్‌గఢ్:** గ్రామంలో ఎస్సీ కాలనీతో పాటు బీసీ కాలనీల్లో వీధిలైట్లు లేవు. రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గేట్‌వాల్స్ వద్ద పైపులైన్ లీకేజీ కావడం వల్ల నీరు కలుషితమవుతున్నది. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

**- తాటికాయల పరుశరాములు, హిమ్మత్‌నగర్**

# గణేష్ ఉత్సవాల్లో పోలీసుల సూచనలు పాటించాలి

**లింగాలఘణపురం:** గణేష్ నవరాత్రోత్సవాల్లో పోలీసులు చెప్పిన సూచనలు పాటించి శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఉత్సవాలను ముగించుకోవాలని ఏఎస్సై పన్నీరు రవీందర్ అన్నారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని ప్రజాప్రతినిధులు, యువకులతో సమావేశం ఏర్పాటు చేసి ఉత్సవాలపై పలు సూచనలు ఇచ్చారు. విగ్రహ ప్రతిష్ట తప్పనిసరిగా పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవడం, గ్రామంలో ఒకటి, రెండు విగ్రహాలు మాత్రమే ఏర్పాటయ్యే విధంగా చూడడం, ఎత్తు ఐదు అడుగులకు మించకుండా మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని సూచించారు. ప్రధాన రహాదారులపై, ప్రార్థన స్థలాల్లో విగ్రహాలను పెట్టవద్దని, విగ్రహ ప్రతిష్టాపన కమిటీల వివరాలను పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలని, విద్యుత్ అనుమతి, ఏసీపీతో మైక్ పర్మిషన్, ఎక్కువ సౌండ్ పెట్టకుండా, నిమజ్జన సమయంలో మద్యం తాగకుండా, ఊరేగింపులు త్వరగా పూర్తి చేసుకొని నిమజ్జనం చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీటీసీ కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ మోహన్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



సూచనలిస్తున్న ఏఎస్సై రవీందర్

## న్యూస్ బాక్స్

### దూరవిద్య డిగ్రీ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**స్టేషన్‌ఘన్‌పూర్:** స్థానిక గోలిరామలింగం స్మారక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేయూ ఎస్‌డీఎల్‌సీఈ అధ్యయన కేంద్రంలో దూరవిద్య ద్వారా డిగ్రీలో ప్రవేశం పొందడానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కోదండపాణి, కోఆర్డినేటర్ ఎస్.సాంబమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దూర విద్యలో బీఏ(హెచ్‌పీపీ), ఈపీపీ, ఎస్‌పీపీ, బీకాం(జనరల్, కంప్యూటర్స్)లలో ప్రవేశం పొందడానికి సెప్టెంబర్ 10న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్ష రాయడానికి ఏ విద్యార్హతలు లేనివారు, ఎస్ఎస్‌సీ, ఇంటర్ ఉత్తీర్ణులు, అనుత్తీర్ణులు, ఈ ఏడాది మే 30 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరితేదీ ఈనెల 25గా నిర్ణయించడం జరిగిందన్నారు. పూర్తి వివరాల కోసం స్థానిక కళాశాలలో సంప్రదించాలని, 82476 78788 నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

### పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన సర్పంచ్

**చిల్పూరు:** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గత నాలుగు రోజులనుంచి జ్వరాలతో బాధపడుతున్న 35 మందికి శనివారం గ్రామ సర్పంచ్ తోట రాజయ్య పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటిస్తేనే రోగాలకు దూరంగా ఉంటారని అన్నారు. సమావేశంలో ఎంపీటీసీ మాచర్ల మంజులప్రవీన్, ఉపసర్పంచ్ భువనగిరి స్వామి, ఎస్ఎంసీ చైర్మన్ గాండ్ల రాజు, మోడెం విజయభాస్కర్, జంగిటి కుమార్, కాండూరి రంగరాజు, వెంకటరాంనర్సయ్య పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్

మరిన్ని జోన్ వార్తలు 12లో

వెండితెర

12

మన స్టేషన్ ఘన్‌పూర్

సాక్షి జనగామ

ఆదివారం I ఆగస్టు I 20 I 2017






స్టేషన్ ఘన్‌పూర్

మహాలక్ష్మీ-

జయ జానకి నాయక

లక్ష్మీ-

నేనే రాజు నేనే మంత్రి

## గ్యాస్ సమాచారం

**రఘునాథపల్లి:** భారత్ గ్యాస్ 19న బుక్ చేసుకున్న వినియోగదారులకు జూలై 21న గ్రామీణ ప్రాంతాల వారికి 22వ తేదీన అందజేస్తారు. ఫోన్ : 08716 230884

**జఫర్‌గఢ్:** హెచ్‌పీ గ్యాస్ 19న బుక్ చేసుకున్న జూలై 22న గ్రామీణ ప్రాంతాల వారికి 23న అందజేస్తారు. ఫోన్ : 08711 230337

# ప్రమాదకరంగా గుంత

**స్టేషన్‌ఘన్‌పూర్:** మండలంలోని ఇప్పగూడెం నుంచి రంగరాయగూడెం, కోమటిగూడెం మీదుగా గబ్బెట, రఘునాథపల్లి వెళ్లే బీటీ రోడ్డులో ఇప్పగూడెం- రంగరాయగూడెం గ్రామాల మధ్య ప్రమాదకరంగా పెద్ద గుంత ఏర్పడింది. కొమటిగూడెం శివారులో ఉన్న క్రషర్ నుంచి భారీ లోడ్‌తో లారీలు వెళ్తుండగా కల్వర్టు మోరీ వద్ద రోడ్డు పగిలి పెద్ద గుంత ఏర్పడింది. పనులపై ఆ రోడ్డు గుండా ప్రయాణించే వారు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## నేడు ఎరుకల ఆత్మీయ సమ్మేళనం

**రఘునాథపల్లి:** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో ఆదివారం ఎరుకల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి మారుజోడు రాంబాబు, నియోజకవర్గ మహిళా నాయకురాలు చింత పెనినా తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు వెల్లడించారు. మధ్యాహ్నం 12 గంటలకు ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సమక్షంలో ఎరుకల కులస్తులు పెద్ద ఎత్తున టీఆర్‌ఎస్‌లో చేరనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో చెంచు రమేష్, ఆకుల మహేష్ ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జఫర్‌గఢ్: గ్రామాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గుజ్జరి స్వరూప కోరారు. బాలవికాస సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో అన్నెపు దర్గయ్య స్మారకార్థం మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ స్వరూప, సర్పంచ్ స్వప్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుత వర్షకాలంలో ఎక్కువగా వ్యాధులు సోకే అవకాశం ఉంటుందన్నారు. వీటి బారి నుంచి ప్రజలను కాపాడేందుకు గాను బాలవికాస సంస్థ వారు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వైద్యులు శ్రీనివాస్, రాజేంద్రం, ఎన్ రామ్ నేతృత్వంలో 248 మందికి వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అశోక్, ఎంపీటీసీ సభ్యురాలు సౌజన్య, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారపల్లి ప్రభాకర్‌తో పాటు సంస్థ ప్రతినిధులు శంకర్, బరిగేల స్వామి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫొటోలు గత స్మృతులకు నిదర్శనాలు

**స్టేషన్‌ఘన్‌పూర్:** ఫొటోలు గత స్మృతులకు నిలువెత్తు నిదర్శనాలని లయన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కేసీ జాన్‌బన్నీ అన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫొటోగ్రాఫర్లు మొగ్దుంపురం కిషోర్‌కుమార్, ఆమంచ ఓంప్రకాష్, మహేశ్వరం ప్రకాష్, ఊరడి రాజు, శివరాజ్‌లను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మాచర్ల సత్యనారాయణ, పి.వెంకటేశం, ఆమంచ ఓంప్రకాష్, హరికిషన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# సామాజిక తెలంగాణ కోసం పోరాటం

**రఘునాథపల్లి:** సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా టీమాస్ పోరాటం కొనసాగుతుందని జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఉడుత రవి అన్నారు. మండల కేంద్రంలో ఎడ్ల బాలమ్మ అధ్యక్షతన శనివారం జరిగిన టీమాస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న పాలకులకు గుణపాఠం చెప్పేందుకు టీమాస్ ఫోరం లక్ష్యమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు సామాజికంగా ఆర్థికంగా ఎదిగేంత వరకు టీ మాస్ పోరాటం చేస్తుందన్నారు.

ఈ నెల 27న రఘునాథపల్లి ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేయనున్న మండల టీమాస్ ఫోరం ఆవిర్భావ సభకు మండలంలోని ప్రజా సంఘాల నాయకులు హాజరు కాగలరని ఆయన కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జేరిపోతుల సుధాకర్, యాదగిరి, చక్రపాణి, ఆంజనేయులు, రాంనర్సయ్య, శంకర్, దేవేందర్, శాగ సాంబరాజు, మైలారం వెంకటేశ్వర్లు, బండ రవీందర్, కడారి భాస్కర్, నర్సింహా, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉడుత రవి

## ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి పూజలు



పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు

**చిల్పూరు:** మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో మల్లంకుంట్ల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ఆలయ అర్చకులు ఎల్లంబట్ల కరుణాకరుశర్మ వేద మంత్రాల నడుమ ఘనంగా పూజాకార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సమ్మయ్య, ఎంపీటీసీ సంపత్, ఉపసర్పంచ్ గుంపుల రవీందర్ రెడ్డి, శాగ ఆటో శ్రీను, నీల రాజు తదితరులు ఉన్నారు.

## మండలంలో భారీ వర్షం

**రఘునాథపల్లి:** మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షానికి జనం ఇబ్బంది పడుతున్నారు. శనివారం రైతుల వ్యవసాయ పనులు సాగక ఇంటి వద్దనే ఉండాల్సి వచ్చింది. మండలంలోని ఫతేషాపూర్‌లో కర్రె ఎల్లమ్మ పాత ఇళ్లు కూలిపోగా ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేక పోవడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. వర్షాలకు రాగడి భూములలో పంటలు ఎర్రబారుతున్నాయని రైతులు వాపోతున్నారు. కలుపు తీత పనులు సాగక పత్తి చేనులో గడ్డి పరుచుకుంటుంది.

వర్షాలు మరో రెండు రోజులు ఇలాగే ఉంటే పంటలు జాలు వారి ఎలా ఉంటాయోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

**చిల్పూరు:** కాలుష్య రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా చెట్లను పెంచాలని ఘన్‌పూర్ సీఐ రావుల నరేందర్ అన్నారు. హరితహారం కార్యక్రమలో భాగంగా మండలంలోని వంగాలపల్లిలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై కరుణాకర్, వంగాలపల్లి, చిన్నపెండ్యాల సర్పంచ్‌లు భూక్య సుధాకర్, సమ్మయ్య సిబ్బంది, యూత్ సభ్యులు పాల్గొన్నారు.




మొక్క నాటుతున్న సీఐ రావుల నరేందర్

## కేవీపీఎస్ మండల అధ్యక్షుడిగా చక్రపాణి

**రఘునాథపల్లి:** కుల వివక్షత పోరాట సమితి మండల అధ్యక్షుడిగా గొలనుకొండ చక్రపాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, మండల ఇన్‌చార్జి కడారి ఐలయ్య సమక్షంలో శనివారం జరిగిన ఎన్నికలో అధ్యక్షుడిగా చక్రపాణితో పాటు, మండల ప్రధాన కార్యదర్శిగా కడారి భాస్కర్, ఉపాధ్యక్షులుగా శాగ సాంబరాజు, కొలిపాక వెంకటస్వామి, సహాయ కార్యదర్శులుగా రవీందర్, ఎల్లస్వామి, సభ్యులుగా రాజరపు ఎల్లస్వామి, సుద్దాల సుదాకర్, ఇల్లందుల యాదగిరి, కడారి అంజయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



కేవీపీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు చక్రపాణి, భాస్కర్

## ఇంటర్వ్యూ

### అంశం: స్వయం సహాయక సంఘాలకు రుణాలు

మేకల శంకరయ్య, ఐకేపీ ఏపీఎం



**లింగాలఘణపురం:**

**ప్రశ్న:** స్వయం సహాయక సంఘాలు ఎన్ని? సభ్యులు ఎందరు?

**జవాబు:** మండలంలో 930 గ్రూపులు, 47 వీఓలలో 10,574 మంది సభ్యులు ఉన్నారు.

**ప్రశ్న:** స్త్రీనిధి, బ్యాంకు లింకేజీలో ఎన్ని రుణాలు ఇప్పించారు?

**జవాబు:** స్త్రీనిధిలో రూ.1.23 కోట్లు, బ్యాంక్ లింకేజీలో రూ.91.50లక్షలు ఇప్పించాం. బ్యాంక్ లింకేజీలో ఇంకా రూ.4.50 కోట్ల రుణాలకు ప్రతిపాదనలు పంపించాం.

**ప్రశ్న:** పునరావాస పథకంలో ఎంత మందికి రుణాలు ఇచ్చారు?

**జవాబు:** ఏడుగురికి రూ.3.70 లక్షలు ఇచ్చాం. అందరూ ఉపాధి పొందుతూ రికవరీ కూడా సక్రమంగానే ఉంది.

**ప్రశ్న:** స్వయం ఉపాధికి ఇంకా రుణాలకు ఏమైన ఉన్నాయా?

**జవాబు:** ఒక్కొక్క గ్రామానికి స్వయం ఉపాధిలో రూ.1.25 లక్షలతో ఆటో కొనుగోలుకు అవకాశం ఉంది.


**ప్రశ్న:** స్వయం సహాయక సభ్యులందరికి ఆధార్ లింకేజీ చేశారా?

**జవాబు:** స్వయం సహాయక సంఘంలోని సభ్యులందరిని ఆధార్ లింక్ చేశాం. ఇక భవిష్యత్తులో ఆన్‌లైన్ రుణాల చెల్లింపులు జరుగుతాయి.

సాక్షి MGM Weekend
ఆదివారం | ఆగస్టు | 20 | 2017

# సదా మీ సేవలో..

**వరంగల్ మహాత్మాగాంధీ మెమోరియల్ (ఎంజీఎం హెచ్) ఆస్పత్రి దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందుతోంది. 62 ఏళ్ల క్రితం ఏర్పాటైన దవాఖానా బడుగు, బలహీన వర్గాల ప్రజలను అక్కున చేర్చుకుంటూ వైద్య సేవలందిస్తోంది. ఆపదకాలంలో వస్తున్న బాధితులకు, ప్రమాదాల్లో గాయపడుతున్న క్షతగాత్రులకు, దీర్ఘకాలిక వ్యాధులతో సతమతమవుతున్న వారికి 'నేనున్నానని.. మీకేంకాదని..' అంటూ భరోసా కల్పిస్తోంది. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రజలకు అండగా నిలుస్తోంది. ఇక్కడి వైద్య నిపుణులు అత్యాధునిక పరికరాలతో ఎంతో మందికి ప్రాణం పోస్తున్నారు. సదా మీ సేవలో అంటూ ఆహ్వానం పలుకుతున్నారు. ఎంజీఎంలోని వసతులు, సౌకర్యాలు, పరికరాలు, ల్యాబ్‌లు, సిబ్బంది, డాక్టర్ల సేవలపై 'సాక్షి' ప్రత్యేక కథనం.** - ఎంజీఎం





## క్యాజువాలిటీలో అత్యవసర సేవలు

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలోని క్యాజువాలిటీ విభాగం ద్వారా రోగులకు 24 గంటల పాటు అత్యవసర వైద్యసేవలందిస్తారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు ఓపీ విభాగం ద్వారా డాక్టర్లు, సిబ్బంది సేవలందిస్తారు. అనంతరం క్యాజువాలిటీలో పనిచేస్తారు. ఈ విభాగంలో ప్రాణపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్న వారు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులు, పురుగుల మందు సేవించిన బాధితులు పెద్దఎత్తున వస్తుంటారు. సీఎంఓ(క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్) నిత్యం సేవలందిస్తుంటారు.



లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్



## ఎమర్జెన్సీ ఎక్స్‌రే

ఎంజీఎం ఆస్పత్రిలోని క్యాజువాలిటీ విభాగానికి వివిధ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన రోగులకు ఎమర్జెన్సీ ఎక్స్‌రే విభాగం ద్వారా ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి వైద్యసేవలందిస్తుంటారు.

## 20 పడకలతో ప్రత్యేక పర్యవేక్షణ..

ఆస్పత్రిలోని క్యాజువాలిటీ విభాగంలోని మెడికల్ అబ్జర్వేషన్‌లో 10 పడకలు, సర్జికల్ అబ్జర్వేషన్ 10 పడకలను అందుబాటులో ఉన్నాయి. ఈ రెండు వార్డుల సాయంతో రోగుల పరిస్థితిని గమనిస్తూ వారి వ్యాధిని బట్టి డ్యూటీ మెడికల్ ఆఫీసర్(డీఎంఓ), డ్యూటీ సర్జికల్ ఆఫీసర్ (డీఎస్ఓ), అర్థోపెడిక్ వైద్యులకు రెఫర్ చేస్తుంటారు.

## ఎమర్జెన్సీ ల్యాబ్...

క్యాజువాలిటీకి వచ్చే రోగులకు అత్యవసరంగా నిర్వహించే రక్త పరీక్షల కోసం ప్రత్యేకంగా ఎమర్జెన్సీ ల్యాబ్‌ను సైతం అందుబాటులో ఉంటుంది. ఈ ల్యాబ్ ద్వారా రోగికి అత్యవసరమైన శస్త్రచికిత్సలు చేయాల్సిన వచ్చిన సందర్భంలో చేయాల్సిన రక్త పరీక్షలు నిర్వహిస్తారు.

## స్కానింగ్ సేవలు..

క్యాజువాలిటీలో అపెండిసైటిస్ లాంటి కడుపునొప్పితో బాధపడుతున్న వచ్చే రోగులకు అల్ట్రాసౌండ్ పరీక్షలు సైతం నిర్వహిస్తారు. కడుపు నొప్పి తీవ్రంగా ఉన్న వ్యక్తులకు స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తారు.

## లిక్విడ్ ప్లాంట్‌తో మెరుగైన ఆక్సిజన్

వెయ్యి పడకల ఎంజీఎం ఆస్పత్రిలో లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ ద్వారా అత్యవసర వార్డులకు మెరుగైన ఆక్సిజన్ సరఫరా చేస్తున్నారు. 5 వేల లీటర్ల ఆక్సిజన్ ట్యాంక్ ద్వారా ఆస్పత్రిలోని ఏఎంసీ, ఐఎంసీ, ఆర్ఐసీయూ, పీఐసీయూ, ఐసీఎస్‌యూ, ఎస్ఐసీయూ వంటి వార్డులకు సరఫరా జరుగుతోంది. ట్యాంక్‌లో ఉన్న ఆక్సిజన్ లెవల్ 2,500 లీటర్లకు తగ్గగానే సరఫరా చేయాల్సిందిగా సంబంధిత కాంట్రాక్టర్‌కు అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగుసార్లు ట్యాంక్‌లో ఆక్సిజన్ రీఫిల్లింగ్ చేస్తూ రోగులకు ఆక్సిజన్ కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అంతేగాక ఆక్సిజన్ పైపులేని మెడిసిన్ వార్డులకు సిలిండర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. సిలిండర్ల ద్వారా జరిగే ఆక్సిజన్ సరఫరా కంటే లిక్విడ్ ప్లాంట్ ద్వారా సరఫరా మెరుగ్గా జరుగుతుందనే ఉద్దేశంతో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆస్పత్రిలో 2013లో ఈ ప్లాంట్‌ను అందుబాటులోకి తెచ్చారు.

## రోగ నిర్ధారణకు.. ఆధునిక హంగులు

ఎంజీఎం ఆస్పత్రికి వచ్చే రోగులకు అధునిక పరికరాలతో వివిధ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రోగుల రక్త పరీక్షల కోసం ప్రత్యేక ల్యాబ్ సౌకర్యం ఏర్పాటు చేయగా, స్కానింగ్ సేవల కోసం సిటీ, ఎంఆర్ఐ యూనిట్ పీపీపీ పద్ధతిలో అమలులోకి తెచ్చారు. అలాగే రేడియాలజీ విభాగం ద్వారా ఎక్స్‌రే, కలర్ డాప్లార్, అల్ట్రాసౌండ్‌వంటి పరీక్షలను నిర్వహిస్తూ రోగులకు సేవలందిస్తున్నారు.

### రోగనిర్ధారణ పరీక్షలు



రోగులకు అత్యాధునిక పరికరాలతో రక్తపరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆస్పత్రిలో 91వ గదిలో ల్యాబ్‌లో ఓపీ విభాగానికి వచ్చే రోగులకు రక్తపరీక్షలు చేస్తున్నారు.

### పాథాలజీ

ఎంజీఎం ఆస్పత్రిలో రూమ్ నంబర్ 91లో పాథాలాజీ ల్యాబ్ ద్వారా రోగులకు సంబంధించిన బ్లడ్, యూరిన్, క్యాన్సర్, బయాప్సి, ప్లేట్‌లెట్స్ వంటి రక్తపరీక్షలను నిర్వహిస్తారు. ముఖ్యంగా శస్త్రచికిత్సలు చేసే ముందు నిర్వహించే పీటీ, ఏపీటీటీ పరీక్షలను సైతం పాథాలాజీ ల్యాబ్‌లో నిర్వహిస్తారు. ప్రభుత్వం ఇటీవల పాథాలాజీ విభాగానికి సుమారు రూ.9 లక్షల విలువ చేసే బ్లడ్ సెల్ కౌంట్ మిషన్‌ను సైతం అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా రక్తకణాల సంఖ్య, హిమోగ్లోబిన్‌వంటి నివేదికలను త్వరితగతిన పొందవచ్చునని వైద్యులు పేర్కొంటున్నారు.

**చికిత్స పొందిన రోగుల సంఖ్య**

| | సంవత్సరంలో | రోజుకు సగటున |
|---|---|---|
| 2015 | 13,2190 | 424 |
| 2016 | 12,6800 | 406 |
| 2017(జూలై) | 70,600 | 388 |

### మైక్రోబయాలజీ

ఆస్పత్రిలో ల్యాబ్‌లో అతిముఖ్యమైన విభాగం మైక్రోబయాలజీ విభాగం. ఈ విభాగంతో రోగులకు ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు వారి రక్తాన్ని పరీక్షించి ఏ రకమైన చికిత్స అందించాలో నిర్ధారిస్తారు. ఈ విభాగంలో వైరల్ ఇన్ఫెక్షన్, ఫంగల్ ఇన్‌ఫెక్షన్, టైఫాయిడ్, టిబి, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ, పోలియో, హెచ్ఐవీ, హెచ్‌బీఎస్ఏజీ, సీడీ4 కౌంట్ వంటి రక్తపరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ విభాగంలో టీబీ పరీక్షను రెండు గంటల్లో నిర్ధారించేందుకు రూ.6 లక్షల విలువ చేసే సీబీ నాట్ పరికరాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో టీబీ నిర్ధారణ సులువుగా చేయవచ్చని వైద్యులు పేర్కొంటున్నారు.

| | సంవత్సరంలో | రోజుకు సగటున |
|---|---|---|
| 2015 | 38,036 | 122 |
| 2016 | 54,716 | 175 |
| 2017(జూలై) | 35,341 | 194 |

### బయో కెమిస్ట్రీ

ఈ విభాగం ద్వారా ఆస్పత్రికి వచ్చే రోగుల ఎలక్ట్రోలైడ్స్, షుగర్, క్రియాటీన్, డయాలసిస్ రోగుల రక్తపరీక్షలు, ఎల్ఎఫ్‌టీ, కార్డియాలజీ రోగుల ప్రొఫైల్ వంటి రక్తపరీక్షలు నిర్వహిస్తారు. ఈ విభాగానికి రోగుల తాకిడి ఎక్కువగా ఉండడంతో ప్రభుత్వం రెండునెలల క్రితం కోటి 20 లక్షల విలువ చేసే పుల్లీ ఆటోమెటల్ బయో-కెమిస్ట్రీ ఆనలైజర్ పరికరాన్ని అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా గంటలోపు 500 మంది రోగుల రక్తాన్ని పరీక్షించవచ్చునని వైద్యులు పేర్కొంటున్నారు.

| | సంవత్సరంలో | రోజుకు సగటున |
|---|---|---|
| 2015 | 1,83,106 | 587 |
| 2016 | 1,95,045 | 625 |
| 2017(జూలై) | 1,21,942 | 670 |



ఓపీ గదుల వద్ద రోగుల సందడి





### సీటీ, ఎంఆర్ఐ సేవలు

| సంవత్సరం | సిటీ స్కాన్ | రోజుకు సగటున |
|---|---|---|
| 2015 | 7,936 | 22 |
| 2016 | 11,061 | 31 |
| 2017(జూలై) | 6,558 | 31 |

| సంవత్సరం | ఎంఆర్ఐ | రోజుకు సగటున |
|---|---|---|
| 2015 | 3,966 | 11 |
| 2016 | 8,796 | 24 |
| 2017(జూలై) | 4,377 | 21 |

మహాత్మాగాంధీ మెమోరియల్ ఆస్పత్రిలో పేద ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు 2011లో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం(పీపీపీ)తో సీటీ, ఎంఆర్ఐ స్కానింగ్ సేవలను అందుబాటులో తెచ్చారు. ఈ పద్ధతి ద్వారా ఆస్పత్రిలో ఇన్ పేషెంట్ అడ్మిట్ పొందిన రోగులకు మాత్రమే ఉచితంగా సీటీ, ఎంఆర్ఐ సేవలను అందిస్తున్నారు. ఈ సేవల నిర్వహణకు మెడాల్ డయాగ్నస్టిక్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఏడు సంవత్సరాల ఒప్పందంలో భాగంగా మెడాల్ డయాగ్నస్టిక్ ద్వారా పేద రోగులకు ఈ సేవలందిస్తున్నారు. రోజూ సుమారు 30 మంది రోగుల సీటీ స్కానింగ్, 24 మందికి ఎంఆర్ఐ స్కానింగ్ సేవలను అందిస్తున్నారు.

### రేడియాలజీ విభాగం

రేడియాలజీ విభాగం ద్వారా ఆస్పత్రిలోని రోగులకు ఎక్స్‌రే, ఆల్ట్రా సౌండ్, కలర్ డాప్లార్ ద్వారా సేవలందిస్తున్నారు. రూ.కోటి 70 లక్షలు వెచ్చించి అందుబాటులోకి తెచ్చిన ఈ పరికరం ద్వారా డిజిటల్ ఎక్స్‌రే సేవలతో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. అల్ట్రాసౌండ్ పరికరాలతో అప్‌డామింగ్ స్కానింగ్, చెస్ట్, బ్రెస్ట్ వంటి స్కానింగ్‌లు చేస్తూ రోగ నిర్ధారణ చేపడుతున్నారు. కలర్ డాప్లర్ ద్వారా ప్రత్యేకంగా నరాల రోగ నిర్ధారణ చేస్తూ మెరుగైన సేవలందిస్తున్నారు.



సాక్షి MGM Weekend
ఆదివారం | ఆగస్టు | 20 | 2017



## రోగులకు నాణ్యమైన భోజనం

ఎంజీఎం ఆస్పత్రిలో ఇన్‌పేషంట్ ద్వారా ఆస్పత్రిలోని వివిధ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులకు నాణ్యమైన భోజనాన్ని సైతం అందిస్తున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం కోడిగుడ్డు, అరటిపండుతోపాటు కూర, సాంబార్‌తో కూడిన ఆహారాన్ని ఇస్తున్నారు. రాత్రి వేళ కూర, సాంబార్‌తోపాటు కోడిగుడ్డుతో కూడిన భోజనాన్ని అందిస్తున్నట్లు డైట్ అధికారి తెలిపారు. అంతేకాకుండా షుగర్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు పుల్కాలు ఇస్తున్నారు. పీడియాట్రిక్ విభాగంలో చికిత్స పొందుతున్న నెలలోపు చిన్నారులకు పాలను అందిస్తున్నారు. శిశువుల తల్లులకు హైప్రొటీన్ డైట్‌లో భాగంగా సాధారణంగా అందించే ఆహారంతోపాటు రెండు అరటిపండ్లు, రెండు కోడిగుడ్లు, పుల్కాలు అదనంగా అందిస్తూ వారిలో పోషకవిలువలు పెరిగేలా ఆహారం అందిస్తున్నారు.



## ప్రణాళికాబద్ధంగా సరఫరా

ఎంజీఎం ఆస్పత్రిలో మెడికల్, సర్జరీ, అర్థోపెడిక్‌తోపాటు సూపర్‌స్పెషాలిటీ విభాగాలైనా 32వార్డుల్లో చికిత్సపొందుతున్న రోగులకు క్రమం తప్పకుండా ఆహారాన్ని అందిస్తుంటారు. ప్రతి వార్డులో చికిత్సపొందుతున్న రోగుల సంఖ్య ఆయా వార్డు నర్సులు తెలిపే ఇండెంట్ ప్రకారం మరుసటి రోజు ఆస్పత్రిలోని కిచెన్ విభాగంలో భోజనాన్ని తయారు చేస్తున్నారు. ఇందులో మిల్క్ డైట్, హైప్రొటీన్, డయాబెటిక్ వంటి ప్రత్యేక డైట్‌లను పేర్కొంటూ ఇండెంట్ అందిస్తూ ప్రకారం అందిస్తున్నారు. 32వార్డులో రోజూ 800 నుంచి 900 మందికి ఆస్పత్రి డైట్ విభాగం ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నారు.

## నాలుగు ఆపరేషన్ థియేటర్లు..

రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో పాటు పలు ఘటనల్లో ఆస్పత్రికి వచ్చే క్షతగాత్రులకు అత్యవసరంగా శస్త్రచికిత్సలు నిర్వహించే క్యాజువాలిటీ విభాగంలో నాలుగు ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోఉంటాయి. వీటి ద్వారా రోగులకు అవసరమైన అత్యవసర శస్త్రచికిత్సలు చేస్తుంటారు.



## సేవలకు గుర్తింపుగా ఎన్ఎన్ఎఫ్ సర్టిఫికేషన్

ఎంజీఎం ఆస్పత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రం ద్వారా అందుతున్న సేవలకు గుర్తింపుగా నేషనల్ నియోనెటాలజీ సర్టిఫికేషన్ సైతం లభించింది.





## కార్పొరేట్‌కు దీటుగా పిడియాట్రిక్ సేవలు

నాలుగు జిల్లాల ప్రజలకు అండగా నిలుస్తోన్న ఎంజీఎం ఆస్పత్రిలో శిశు మరణాలను అరికట్టేందుకు కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా పిడియాట్రిక్ విభాగంలో వైద్య చికిత్సలు అందిస్తున్నారు. 2012 సెప్టెంబర్‌లో మంజూరైన 20 పడకల నవజాత శిశు సంరక్షణ కేంద్రం ద్వారా వేల సంఖ్యలో శిశువులకు వైద్య చికిత్సలు అందిస్తున్నారు. 20 వార్మర్లు, 10 వెంటిలైటర్లు, 7 సిపాక్ మిషన్లతోపాటు 30 మంది సిబ్బంది 24 గంటల పాటు సేవలందిస్తున్నారు. సంవత్సర కాలంలో 5వేలకు పైగా శిశువులను సురక్షితంగా తల్లుల ఒడికి చేర్చారు.



## 10 వెంటిలెటర్లతో..

2012లో ఆక్సిజన్ అందక పెద్ద ఎత్తున శిశుమరణాలు సంభవించిన క్రమంలో ఎంజీఎం పిడియాట్రిక్ విభాగంలో 10 వెంటిలైటర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. పుట్టగానే శ్వాస అందని చిన్నారులకు వెంటిలైటర్ల ద్వారా అందిస్తూ ప్రాణాలను కాపాడుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో వెంటిలైటర్ల ద్వారా చికిత్స అందించాలంటే రోజుకు రూ.12వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఉత్తర తెలంగాణ జిల్లాలైనా ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాల్లో వెంటిలైటర్లతో పాటు సిపాక్, వార్మర్లతో కలిపి అత్యాధునిక పరికరాలతో ఉచితంగా వైద్యం అందిస్తూ పేదల ప్రజల మన్ననలు పొందుతోంది.

## సిపాక్ సౌకర్యంతో..

తక్కువ రోజుల్లో తక్కువ బరువుతో పుట్టిన పిల్లల్లో ఊపిరితిత్తుల్లో సమస్య తలెత్తితే శ్వాస అందదు. రోజులు తక్కువగా ఉన్న శిశువుల్లో అలివిలోవై పొర ఏర్పడకపోవడం వల్ల శ్వాస ఆడదు. అలాంటి సమయాల్లో వెంటనే శిశువుకు వెంటిలైటర్లతోపాటు సిపాక్ పరికరాలను ఉపయోగించి కృత్రిమ శ్వాస అందించాల్సి ఉంటుంది. నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో 7 సిపాక్ మిషన్లతో రోజు పదుల సంఖ్యలో శిశువు మరణాలను అరికడుతున్నారు.

## 20 వార్మర్లతో 70 మందికి చికిత్సలు

ఆస్పత్రిలోని నవజాత శిశు సంరక్షణకేంద్రానికి కరీంనగర్‌తో పాటు సీకేఎం, జీహెచ్ఎం ఆస్పత్రుల్లో సంరక్షణ కేంద్రాలు ఉన్నప్పటికీ పరిస్థితి విషమంగా ఉన్న శిశువులను ఎంజీఎంకే తరలిస్తుంటారు. ఈ క్రమంలో ఆస్పత్రిలో 20 పడకలు(వార్మర్లు) ఉన్నప్పటికీ 70 మందికి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. అలాగే పిడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ తోపాటు జనరల్ వార్డులో చికిత్స అందించే చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

### వారానికి రెండు రోజులు ఉండే ఓపీ విభాగాలు

సూపర్‌స్పెషాలిటీ విభాగాలు

**ఒక్క రోజు చికిత్సపొందే రోగుల సంఖ్య**

| విభాగం | రోగుల సంఖ్య |
|---|---|
| గ్యాస్ట్రో ఎంట్రాలజీ (సోమ, గురు) | 60 |
| ప్లాస్టిక్ సర్జరీ (సోమ, గురు) | 12 |
| కార్డియాలజీ (సోమ, గురు) | 250 |
| నెఫ్రాలజీ (మంగళ, శుక్ర) | 13 |
| న్యూరోసర్జరీ (మంగళ, శుక్ర) | 80 |
| న్యూరోఫిజీషియన్ (మంగళ, శుక్ర) | 100 |
| యురాలజీ (మంగళ, శుక్ర) | 78 |
| క్యాన్సర్ | 16 |